DEPT. OF INFORMATION
GOVT. OF ANDHRA
NEWS PAPER RECORDS
FILE COPY

అమృతాంజనీవారి
గ్రామరమంధు
Amrutanjan
RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము
AMRUTANJAN

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 188 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 12-10-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

గొప్పపుస్తకాలన్నీ ప్రచురించి ప్రభుత్వం రచయితలకు తోడ్పడాలి



అంతరిక్షంలో ఏవేవో యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఏవేవి తిరుగుతున్నాయో, ఎలా తిరుగుతున్నాయో చూడడానికి ప్రతిదేశంలోనూ తహతహ పెరుగుతున్నది. శాస్త్రం తెలిసినవారి తహతహ వర్ణనాతీతం. ఇది అమెరికాలో ఉత్సాహపరులు నెలకొల్పుతుంటున్న అంతరిక్షవీక్షణ కేంద్రం. ఇలాటివి మరింతకి పైగా అమెరికాలో ఏర్పాటయినాయి.

స్పుత్నిక్‌నుంచి చేరిన సమాచారాన్ని రష్యా అందరికీ తెలియజేస్తుంది

నెల తర్వాత మరొక ప్రయోగం: అమెరికా గొప్ప గోళంవిడవబోతున్నదనిసోవియట్ శాస్త్రవేత్తప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 11: "మేము వదిలిన కృత్రిమ ఉపగ్రహంకంటే, అమెరికా వదలబోయే కృత్రిమగోళం చాలా సమాచారాన్ని చేరవేయ గలుగుతుంది. అయితే మేము ముందు ముందు వదలబోయే స్పుత్నిక్‌లు మరింత శాగా సమాచారాలను అందజేయ గలుగుతాయి. ఇప్పుడు తిరుగుతున్న స్పుత్నిక్ ఎవ్వరికీ తెలియని సంకేతాలు ప్రసారం చేస్తున్న దనుకొనడం అనుచితం. అది ప్రసారం చేసిన సమాచారాన్ని అంతటినీ మేము ప్రచురిస్తాము" అని ఇక్కడ అంతర్జాతీయ 'రాకెట్ల—అస్త్రాల' శాస్త్రవేత్తల (భూగోళ విజ్ఞాన పరిషత్తు) గోష్ఠికి వచ్చిన రష్యా శాస్త్రవేత్తలు శ్రీయుతులు అనతోలి బ్లగన్‌రవోవ్, యస్. యం. పొలొస్కొవ్, ఎ. యం. కసత్కిన్ చెప్పారు.

రష్యా ఒకనెల తర్వాత మరొక స్పుత్నిక్‌ను ప్రయోగించనున్నట్లు తెలుస్తున్నది.

ఈ తడవ వదలబోయే స్పుత్నిక్‌లో విశ్వకిరణాల ఉత్పత్తి ప్రసార వివరాలనూ, ఉల్కల పుట్టుక మొదలైన విషయాలనూ తెలియజేయ గల ప్రసారయంత్రాలను అమర్చుతారని శ్రీ బ్లగన్‌రవోవ్ తెలియజేశారు.

"చంద్రమండలానికి రాకెట్‌ను పంపడం అనేది ఇంకా సిద్ధాంతరీత్యా ఆశిస్తున్న పని మాత్రమే. అదినా జీవితకాలంలో సాధ్య పడుతుందను కుంటున్నాను" అని శ్రీ బ్లగన్‌రవోవ్ అన్నారు.

ఇంగ్లండ్, అమెరికా, కెనడా, చెకొస్లొవాకియా, స్వీడన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాల్లో నిశాస్త్రవేత్తలు స్పుత్నిక్ చిత్రాలు తీశారు. ఒక కెనడా ఖగోళ శాస్త్ర పరిశీలకుడు నిన్న ఇవ్వాళ శాస్త్ర పరిశీలకుడు నిన్న ఇవ్వాళ మూడు చిత్రాలు సరిగా తీశాడు.

చెక్ పరిశీలకులకు, స్పుత్నిక్ రంగు మారినట్లు కనపడింది.

ఆస్ట్రేలియాలో ఆనేకులు, స్పుత్నిక్‌ను చూడడంలో నిమగ్నులై ఇతర వ్యాపకాలు మానివేసినట్లు మెల్బోర్న్ వార్త.

అమెరికాలో కొందరు ప్రముఖులూ కొన్ని పత్రికలూ, శాస్త్రశోధనలో అమెరికా వెనకపడడమే గాక, నిన్న అధ్యక్షుని ప్రకటన చూస్తే కొంత నిర్లక్ష్యత కూడా అలవర్చుకున్నట్లు దోషిత మవుతున్నదని విమర్శిస్తున్నారు. "ఇది పోటీకాదని ఎలా అనగలం. పోటీ పడవలసినదే. గెలవడానికి తంటాలు పడవలసిందే" అని వీరు అమెరికా అధ్యక్షుని హెచ్చరిస్తున్నారు.

స్వీడన్ శాస్త్రవేత్తలు కృత్రిమ

(రేవ పుట చూడుడు)

రష్యాచే మరో అణ్వస్త్ర పరీక్ష

వెనుకటివాటికన్నా చిన్నదట

వాషింగ్టన్, అక్టోబరు 10: ఆర్కటిక్ మండలానికి ఉత్తరంగా, ఇవ్వాళ రష్యా ఇంకో అణ్వస్త్రాన్ని ప్రేల్చి పరీక్షించిందని, అమెరికా అణుశక్తి సంఘం ఈ రాత్రి ప్రకటించింది. ఇది వరకు పరీక్షించిన వాటికన్నా ఇది చిన్నసైజు అణ్వస్త్రమట.

శాంతి ప్రయోజనాలకు మాత్రమే వ్యోమాస్త్రాల ఉపయోగం

విడిగా ఒప్పందం జరుపుకొనడానికి సిద్ధమని అమెరికా ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 10: నిరాయుధీకరణానికి సంబంధించిన ఇతర ప్రధాన సమస్యలపై రాయబారాలు ముగిసేవరకు నిరీక్షించకుండా శాంతియుత శాస్త్రీయ ప్రయోజనాల కొరకు మాత్రమే వ్యోమాస్త్రాలు ఉపయోగ పడేటట్లు చూడడానికి అమెరికా సిద్ధంగా ఉన్నదని అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ఈరోజున ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం నేడు నిరాయుధీకరణంపై చర్చ ప్రారంభించింది.

ఆ చర్చలో పాల్గొంటూ శ్రీ లాడ్జి ఇంకా ఇలా చెప్పారు. "ఈ జాతి రకం అస్త్రాలను అదుపులో పెట్టే పద్ధతులపై ఒప్పందం జరుపుకోవాలని అమెరికా కోరుతున్నది. ఇవి శాంతి లక్షణాకు, మానవజాతి వినాశానికి కూడా దారితీయగలవు.

మనం ఇప్పుడిప్పుడే వాటికి ఉన్న శక్తి గురించి తెలుసుకొనడం ప్రారంభించాము. అయినా వ్యోమాస్త్రాలకు అణుబాంబులు అమర్చడంవల్ల మహా విపత్తు సంభవించే ప్రమాదం ఉన్న కారణంచేత వాటి విషయంలో ఔదాసీన్యం వహించడానికి వీలులేదు.

అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద శాంతియుతమైన అవసరాలకు మాత్రమే అణుశక్తి ఉపయోగ పడేటట్లు చూడడానికి ఒకపథకం రూపొందించాలని అమెరికా 1946 లో ఐక్యరాజ్య సమితికి సూచించినది. అప్పట్లో అణ్వస్త్రాలు కలిగిన దేశం అమెరికా ఒక్కటే.

అమెరికా 1946 లో ఆ ప్రతిపాదన చేసినది. దానిని అప్పట్లో అంగీకరించినట్లయితే ఒకదశాబ్దంగా ఈ గొడవ అంతా ఉండేదికాదని ప్రపంచానికి తెలుసు.

మానవుడు ఆకాశంలోనికి అడుగు పెట్టడం ప్రారంభించిన ఈసమయంలో కూడా మనకు అలాంటి అవకాశం ఉన్నది.

ఈ అవకాశాన్ని మనం పోగొట్టుకొనరాదు. శాంతియుతమైన ప్రయోజనాలకొరకు మాత్రమే వ్యోమాస్త్రాలు ఉపయోగపడేటట్లు చూడడానికి తగిన పర్యవేక్షకవ్యవస్థ రూపొందించే నిమిత్తం ఒక సాంకేతిక సంఘం నియమించాలని అమెరికా ప్రతిపాదిస్తున్నది."

ఇంత భారం ప్రజలు భరించలేరు

పెద్దగ్రంథాలసారంక్లుప్తంగావెల్లడి చేయాలని వెంకట్రావు సలహా

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, అక్టోబరు 11: "పాఠ్యపుస్తకాలు ప్రచురించడంతోనే ప్రభుత్వం సంతృప్తిపడరాదు. మన భాషలోవున్న మహాగ్రంథాలన్నీ ముద్రించి ప్రభుత్వమే ప్రచురించాలి. ప్రస్తుతం పన్నులభారంతో ప్రజలు క్రుంగిపోతున్నారు గనుక రచయితలకు సహాయపడే బాధ్యత తనపైనవేసుకోవాలి" అని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు "సీతారామాయణం" అన్న కావ్యానికి ఆవిష్కరణోత్సవం జరుపుతూ చెప్పారు.

శ్రీ శ్రీ రాచిసీతాదేవి ఈ కావ్యాన్ని రచించారు. ఈ మేధి రామకృష్ణాపురం. కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, ఆంధ్రరచయితల సంఘం ఆధ్వర్యాన ఈ ఉత్సవం జరిగింది.

శ్రీ వెంకటరావు ఇలా అన్నారు:

"పూర్వం కవులకు రచయితలకు రాజాదరణఉండేది. ఇప్పుడు ఆరాజులు లేరు రాజాదరణలేదు. మనది ప్రజాస్వామ్య ప్రభుత్వం. పెనుకటి రాజరికాలుపోయి, అస్థానే ప్రజాప్రభుత్వం యేర్పడింది. ఇక కవులను, రచయితలను పోషించాల్సింది ప్రజలే. కాని ప్రజలిప్పుడు పేదరికంలో ఉన్నారు. పన్నులభారంతో క్రుంగిపోతే తమకు తామే సహాయం చేసుకోగల స్థితిలో లేరు. కాబట్టి రచయితలకు తోడ్పడే బాధ్యత ప్రభుత్వంతనపైనే వేసుకోవాలి 'కావ్యాలకన్నా ఎక్కువ విలువైనవి విమర్శలు. విమర్శకుల సహాయంలేనిదే ప్రపంచంలో కావ్యాలన్నీ మనం చదువలేం. విమర్శనాపూర్వక సంగ్రహాలు కావాలి. 14 ఏళ్ళ బాలికవ్రాసిన ఈ రామాయణంలో 4500 పద్యాలున్నాయి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మొదలైన విషయాల ప్రస్తావన కొన్నిపద్యాలలో కనిపిస్తుంది. అయితే వాల్మీకి, రామకుపుట్టకముందే రామాయణం వ్రాశారని చెబుతారు. ఒక రామాయణంలో మండోదరి ప్రాసాదం చంద్రకాంతశిలలు, చంద్రకిరణ ప్రసారానికి చెమ్మగిల్లేవని చదివాను. మొదట్లో నేను నమ్మలేకపోయాను. కాని రాజమండ్రి సమీపంలో ఒక గ్రామమందు నాకళ్ళతో నేను, ఒక సల్లరాయి అగ్గిపుల్ల వెలిగించి దగ్గర పెట్టగానే చెమ్మగిల్లడం చూచాను. ఆ శ్చర్యచకితుణ్ణయ్యాను. న్యూఢిల్లీ జాతీయ శాస్త్రీయ పరిశోధనాలయ డైరెక్టరు శ్రీ కృష్ణన్ కలుసుకొన్నప్పుడు ఈ విచిత్రం ఏమిటి అని అడిగాను. "రాతిపై వెలుగు ప్రసరిస్తే కరిగే ప్రభావం" అని వివరించారు. తనుకూడా వచ్చి చూస్తానన్నారు. అయితే రాలేదనుకోండి.

ఉద్గ్రంథాల ప్రచురణ

"అన్నీ జాతీయంచేస్తున్నరోజులివి. పాఠ్య పుస్తకాలను జాతీయం చేయాలని మన ప్రభుత్వం సంకల్పించింది. పూర్వం రాజులుచేసే పనులు ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్నది. మేము మద్రాసు ప్రభుత్వంలో ఉండగా, విదుషీరత్నాలను ఆస్థానకవులుగా నియమించారు. ఈ యుగంలో రచయితలను ఆదరించే బాధ్యత ప్రజలది. ప్రజలకు ఆస్తిమిగిలేకపోతే, మహాకవుల గ్రంథాలను ముద్రించి ప్రచురించేందుకు ప్రభుత్వమే పూనుకోవాలి. అలా చేయడం న్యాయం, ధర్మం. న్యాయము, ధర్మమే కొరవడు అవసరంకూడా.

దక్షిణ భారత గ్రంథ సంస్థ

దక్షిణ భారత గ్రంథ సంస్థవంటివి ఉద్గ్రంథాలను చౌకధరలకు ప్రచురించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే అవి, మిగతా భాషలలో టాల్‌స్టాయ్ వంటి రచయితల గ్రంథాలను మాత్రమే అనువదించి ప్రచురిస్తున్నాయి. అంతమాత్రంతో సరిపోదు. తెలుగు భాషలో, స్వతంత్ర గ్రంథాలను ప్రచురించాలి. వాస్తవానికి అన్నింటికన్నా ఇందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి."

శ్రీ వెంకటరావుకుముందు, శ్రీ వారణాసి రామమూర్తి మాట్లాడుతూ, కుమారి సీతాదేవి రామాయణంలో పాతన్న భాగవతంనుంచి, సీతాదేవిరామాయణంనుంచీ కొన్ని పద్యాలు ఉదహరించారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని మాట్లాడుతూ, ఇప్పటి తెలుగు యుగాన్ని

(రేవ పుట చూడుడు)

"వారసత్వ ఉద్యోగ విధానాన్ని రద్దు చేయరాదు"

అనంతపురంజిల్లా గ్రామోద్యోగుల విజ్ఞప్తి

అనంతపురం, అక్టోబరు 10: వారసత్వపద్ధతిన గ్రామోద్యోగుల నియామక పద్ధతిని రద్దుచేయవద్దనీ, కొన్ని గ్రామాలను కలిపివేసే పద్ధతి మంచిదికాదనీ గ్రామోద్యోగుల సమస్యల విచారణకు ప్రభుత్వం నియమించిన సంఘానికి అనంతపురంజిల్లా గ్రామోద్యోగులు వివరించారు.

గ్రామోద్యోగుల సమస్యల విచారణకు ప్రభుత్వం నియమించిన సంఘం అనంతపురం జిల్లాలో సాక్ష్యసేకరణను పూర్తిచేసి గుంటూరుకు బయలుదేరి వెళ్ళింది. ఈ సంఘానికి రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. అనంతరామన్ అధ్యక్షుడు. ఈ సంఘసభ్యులు జిల్లాలోని రెండు రెవెన్యూ గ్రామాలకు వెళ్ళి అక్కడి గ్రామోద్యోగులు పనిచేసే తీరును తెలుసుకొని వచ్చారు.

పనులూచేసే భూమిశిస్తు మొత్తంలో నూటికి రు 6 గ్రామోద్యోగులకు చేతనంగా ఇవ్వాలనీ, ఉచిత వైద్యసౌకర్యం, ప్రయాణఖర్చులు ఇచ్చేఏర్పాట్లు చేయించి తను పిల్లలకు శ్రీ యూనివర్సిటీ తరగతివాకొ ఉచిత విద్యాబోధన సౌకర్యం కలిపించవలసినదిగా ఈ జిల్లాలోని గ్రామోద్యోగులు కోరారు.

గ్రామోద్యోగుల వారసత్వ ఉద్యోగ నియామక పద్ధతిని రద్దుచేయవలసినదిగా ఈ సంఘానికి సాక్ష్యమిచ్చిన అనధికారులు సూచించారు. శిక్షణపొందిన వారిని వాన్‌గజెటెడ్ ఉద్యోగులతో సమాన ఫాయిదాలో నియమించి, వారి చేత భూమి శిస్తును వసూలుచేయించాలని కూడా అనధికారులు సూచించారు.

సురావర్ధి ప్రభుత్వ పతనం

అధ్యక్షునిచే ప్రధాని రాజీనామా ఆమోదం

రిపబ్లికన్ల మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశం

కరాచీ, అక్టోబరు 11: పాకిస్తాన్ ప్రధానమంత్రి పదవికి శ్రీ హసన్‌షాహీద్ సురావర్ధీ యీవాళ రాజీనామా యిచ్చారు.

ఈ రాజీనామాను ఆమోదించినట్లు యీ మధ్యాహ్నం అధ్యక్షుని భవనం నుంచి ఒక ప్రకటన జరిగింది. ముక్తసరిగా 15 మాటలతో యీ ప్రకటన వెలువడింది.

రిపబ్లికన్ పక్షాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయవలసినదిగా అధ్యక్షుడు కోరవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ సురావర్ధీ తరువాత ప్రధాని ఎవరయ్యేదీ మాత్రం తెలియటంలేదు. అయితే పాకిస్తాన్ పార్లమెంటులో సంఖ్యాబలం అధికం గానల రిపబ్లికన్ పార్టీని కొత్తప్రభుత్వం ఏర్పాటు చేయవలసినదిగా అధ్యక్షుడు కోరవచ్చునని భావిస్తున్నారు.

శ్రీ సురావర్ధిని రిపబ్లికన్లు సమర్థించటం లేదని గతరాత్రి ప్రకటన జరిగిన తరువాత యీ మిశ్రమప్రభుత్వం ఏకుణాన అయినా పతనం అయ్యేదేనని తేలిపోయింది. శ్రీ సురావర్ధి ప్రధానిగా అవామీ, రిపబ్లికన్‌పక్షాల మిశ్రమవర్గం ఏర్పడి 14 రూసాలైంది.

పశ్చిమ పాకిస్తాన్ విభజనపై రిపబ్లికన్లకు సురావర్ధికి మధ్య అభిప్రాయ భేదాలు పొడసూపాయి.

ఈ విభజన జరగాలన్న పశ్చిమపాకిస్తాన్ శాసనసభా తీర్మానాన్ని శ్రీ సురావర్ధీ ప్రతిఘటించారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో అధికారంలో ఉన్న యీ రిపబ్లికన్ పక్షానికి పాకిస్తాన్ పార్లమెంటులో 28 మంది సభ్యత్వం ఉన్నది. సురావర్ధీ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్, పార్లమెంటులో యీ పార్టీకి నాయకుడు. సమితి సమావేశాల్లో పాల్గొంటూ వీరిప్పుడు అమెరికాలో ఉన్నారు.

శ్రీ సురావర్ధీ అవామీలీగ్ పక్షానికి చెందినవారు పార్లమెంటులో 13మంది ఉన్నారు. ఇంకా తూర్పు పాకిస్తాన్‌కుచెందిన ఏడుగురు హిందూ సభ్యులు అండగూడా వీరికిఉన్నది.

శ్రీ సురావర్ధీ రాజీనామా యిచ్చేముందు ఈ ఉదయం, తమ అవామీలీగ్ సభ్యులతో చాలాసేపు మంతనాలు జరిపారు. తమ నిర్ణయాన్ని తెలియజేయటానికి, మధ్యాహ్నం 11 గం వీరు అధ్యక్షుని భవనానికి వెళ్ళారు. రిపబ్లికన్ పార్టీ నాయకులు గూడా అప్పుడు అక్కడే ఉన్నారు. తరువాత ఒక గంట సేపటికి, వీరు రాజీనామా ఇచ్చారని ప్రకటన జరిగింది.

శ్రీ సురావర్ధీతో సహా యింతవరకు పాకిస్తాన్‌లో అయిదుగురు ప్రధాన మంత్రులు మారారు. వీరు 1956 ఆగస్టులో ప్రధాని అయినారు.

ఇంతకు ముందు పాకిస్తాన్ ప్రధాని పదవిని నిర్వహించినవారు శ్రీయుతులు లియాకత్ అలీఖాన్, నజీముద్దీన్, మహమ్మదాలీ, చౌదరి మహమ్మదాలీ.

రష్యన్ ఉపగ్రహ ప్రభావం

ఈ నెలలో డల్లెస్ లాయడ్ చర్చ

లండన్, అక్టోబరు 10: బ్రిటిషు విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ ఈ నెలలో వాషింగ్టన్‌వెళ్ళి, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్‌తో సమాలోచనలు జరుపుతారని, బ్రిటిషు విదేశాంగశాఖప్రతినిధిఒకరుఇవ్వాళ చెప్పారు

బ్రిటిషు రాణి ఈ నెల 17 నుంచి 20 దాకా వాషింగ్టన్‌లో ఉంటుంది. ఆమెవెంట లాయడ్ వెడతారు.

పశ్చిమ ఆసియాలో ఇటీవలి పరిణామాలను గురించి, సోవియట్ రష్యా జయప్రదంగా అంతరిక్షంలోకి ఉపగ్రహాన్ని పంపడం మూలంగా పశ్చిమ రాజ్యాల విధానాలపై అందువల్ల కలిగే ఫలితాలను గురించి డల్లెస్, లాయడ్‌లు చర్చిస్తారని రాజకీయ అభిజ్ఞులు భావిస్తున్నారు.

నిరక్షరాస్యులు ఇంకా పెరుగుతారు

విద్యాభివృద్ధి కృషి నిష్ప్రయోజనం

న్యూయార్క్, అక్టోబరు 10:— ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతులమందికి వార్తాపత్రిక చదివి అర్థంచేసుకోడం చేతకాదు.

నిరక్షరాస్యతపై సమితి తయారుచేసిన నివేదికలో ఈ విషయం వెల్లడి అయింది.

చదువను, వ్రాయను నేర్చుకొనే వారిసంఖ్య క్రమేపీ పెరుగుతున్నప్పటికీ, ప్రపంచజనాభా అభివృద్ధి అవుతోన్న తీరు చూస్తే, ప్రపంచంలో నిరక్షరాస్యులైన వయోజనుల సంఖ్య ఇంకా పెరుగుతుందేకాని ఇంత లో తగ్గదు అని కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు.

శాసనసభ సభ్యులు కాంగ్రెసులో పదవులకు ప్రాకులాడరాదు

కాంగ్రెసు కార్యదర్శి సలహా: ఎన్నికలు స్వేచ్ఛగా జరపడానికి కొత్త ఏర్పాట్లు

హైదరాబాదు, అక్టోబరు 10: రాష్ట్రశాసనసభలోని కాంగ్రెసు సభ్యులు, కాంగ్రెసు సంస్థలో తమకు ఉన్న పదవులను వదులుకోడం మంచిదని, అ. భా. కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ధేబర్ నాయర్ సలహా ఇచ్చారు.

"రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసులో పదవులకుఎన్నికకారాదనలేదు. ఆ నిషేధం ఒక్క పార్లమెంటు సభ్యులకేఉన్నది. అయినా శాసనసభల్లోని కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు సంఘాలతో ఎన్నికజరిగే పదవులలో ఉంటున్నట్లయితే, యీ పదవులకు దూరంగా ఉండడం మంచిదని ఆయన చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెసు సంఘాలలో పదవులను చేపట్టరాదని, పార్లమెంటు కాంగ్రెసు సభ్యులపైపెట్టి నిషేధం, ఈ సంవత్సరాంతంలోగా జరిగే ప్రతినిధుల ఎన్నికప్పుడు అమలులోకి వస్తుందని అన్నారు. పార్లమెంటులోని 9 మంది కాంగ్రెసు సభ్యులు ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెసు సంఘాల అధ్యక్షులుగా ఉంటున్నారని, వీరందరూ, రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు ఎన్నికకావుండా ఉండడమో, లేక పార్లమెంటు సభ్యత్వం వదులుకోనడమో చేస్తారని తెలియజేశారు.

స్వేచ్ఛగా నిష్పాక్షికంగా కాంగ్రెసు ఎన్నికలు

శ్రీ ధేబర్ నాయర్ ఢిల్లీనుంచి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు. కాంగ్రెసు నియమావళిలో మార్పులను గురించి, ఎన్నికలు ఎలా నిర్వహించాలి అన్న విషయం గురించి, జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శులతో చర్చించారు. అనుకొన్న కార్యక్రమం ప్రకారం డిసెంబరులోగా ఎన్నికలు పూర్తిచేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించికూడా ఆయన చర్చించారు.

"అన్ని స్థాయిలలోను కాంగ్రెసు సంఘాల ఎన్నికలు స్వేచ్ఛగాను, నిష్పాక్షికంగాను జరగాలని కాంగ్రెసు పట్టుదలగా ఉంది. ఏ రాష్ట్రంలోనైనాసరే, కాంగ్రెసు ఎన్నికలు నిర్వహించేవారు, ప్రదేశ్ జిల్లా కాంగ్రెసు సంఘాలలో ఒకరుగా ఉండరాదని కాంగ్రెసు నిర్ణయించింది."

"ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు నాలుగింట మూడువంతులమంది కలసి, ఎన్నికోద్యోగిని ఎన్నుకొంటారు. ఎన్నికలు నిష్పాక్షికంగా జరగడానికి, ఏ పక్షము అసంతృప్తి పొందకుండా ఉండడానికి ఈ పద్ధతి తోడ్పడుతుందని శ్రీ నాయర్ చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ నియమావళి మార్పు

విధానం మారదని కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 10: "కమ్యూనిస్టుపార్టీ నియమావళిలో మార్పులు చేసినంతమాత్రాన, పార్టీ విధానాలు మారతాయని అనుకోవద్దు" అని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ఇవాళ పత్రికా విలేకరులలో మాట్లాడుతూ స్పష్టంగా చెప్పారు.

ప్రస్తుతదేశ పరిస్థితులనుబట్టి, పార్టీ స్వరూపంలో కొన్నిమార్పులు చేయడం అవసరమైందని చెప్పారు. మనదేశంలో కమ్యూనిస్టుపార్టీ ప్రధానంగా జాతీయ పార్టీ, కనుక ఇతర దేశాలలోని పార్టీలకు నకిలీగా తయారుకావలసిన అవసరం లేదు" అన్నారు.

పార్టీ నియమావళిలో చేయదలచిన మార్పులు ఇవి:

ఇప్పటి కేంద్ర సంఘం పోయి దాని స్థానే జాతీయమండలి ఒకటి యేర్పాటవుతుంది. దాని సభ్యత్వసంఖ్య వంద దాకా ఉంటుంది. ఈ మండలిని పార్టీ కాంగ్రెసు ఎన్నుకొంటుంది. 20 మంది సభ్యులతో ఒక కార్య నిర్వాహక వర్గాన్ని మండలి ఎన్నుకొంటుంది.

పార్టీకి ఒక ప్రధాన కార్యదర్శి, నలుగురు మామూలు కార్యదర్శులుఉంటారు.

రాష్ట్రాలలో పార్టీ వ్యవస్థ ఇదే పద్ధతిలో ఉంటుంది.

పాలిట్‌బ్యూరో సూచించిన ఈ మార్పులన్నింటికీ, పార్టీ కేంద్రసంఘం ఒప్పుకొన్నది. వచ్చే జనవరిలో, పార్టీ కాంగ్రెసు అసాధారణ సమావేశం జరుగుతుంది. ఈ మార్పుల ప్రకారం నియమావళి సవరించడం ఆ సమావేశంలో జరుగుతుంది.

పార్టీ పలుకుబడి, కార్యకలాపాలు మునుపటికన్నా బాగా ఎక్కువైనాయని, సభ్యత్వం సంఖ్యయీ సంవత్సరానికి 2 లక్షలు అవుతుందని, దీన్నిబట్టి పార్టీబాధ్యతలు కూడా పెరిగాయని, ఈ బాధ్యతలనునిర్వహించగలిగేటట్లుగా పార్టీని రూపొందించడం అవసరమని శ్రీ ఘోష్ నియమావళి మార్పు చేయవలసివచ్చిన కారణాలు వివరిస్తూ చెప్పారు.

ఇకమీదట పార్టీ 'సెల్స్' అంటూ ఉండవని, గ్రామం ప్రాతిపదికగా పార్టీ వ్యవస్థ ఇప్పటికన్నా విశాలమైన స్థాయిలో నిర్మింపబడుతుందనిచెప్పారు.

హైదరాబాదు, అక్టోబరు 10: భారతదేశంలోని వైనారాయబారి పాన్ జులీ ఈ ఉదయం ఇక్కడికి వచ్చారు. రెండు రోజులపాటు ఉంటారు.

గోవాలో పోర్చుగీసు గస్తీకేంద్రం ధ్వంసం

జాతీయవాదులు, సైన్యాల మధ్య సంఘర్షణ

బొంబాయి, అక్టోబరు 9: గోవా పరిసరాల్లోని అయిదుమైళ్ళు లోతట్టున, జాతీయవాదులు, పోర్చుగీసు సైన్యాల మధ్య గత రాత్రి మరొక సంఘర్షణ జరిగినట్లు యిక్కడికి వార్తలు వచ్చాయి.

గోవాకు దక్షిణంగా ఉన్న సుపార్గాజే అనే పోర్చుగీసు కాపలా కేంద్రాన్ని అజ్ఞాతంగా పనిచేస్తున్న కార్యకర్తలు ధ్వంసం చేశారని గోవా జాతీయ వర్గాలవారు తెలియజేశారు. ఈ కేంద్రంలోని గస్తీ సైనికులు, జాతీయవాదుల మధ్య కాల్పులు జరిగాయనీ, తరువాత శాంతి నెలకొనేటికి కార్యకర్తలు గోవా ప్రాంతంలోకి తప్పించుకుని పోయారనీ యీ వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ ఘర్షణ ముగిసిన తరువాత, గోవా కాల్వార్ సరిహద్దువద్దగల పోర్చుగీసు గస్తీ సైనికులు భారత ప్రాంతంలోకి అనేకసార్లు కాల్పులు జరిపారు.

అయితే భారతీయ సైనికులుమాత్రం ఎదురు కాల్పులు సాగించలేదు.

మరవర్ నాయకుని నిర్బంధం

కారణాలు పరిశీలన

మద్రాసు, అక్టోబరు 10: నేర నిరోధక నిర్బంధ చట్టం క్రింద నిర్బంధంలో ఉన్న మరవర్ నాయకుడు శ్రీ యం. ముత్తురామలింగం తేవర్‌ను నిర్బంధించటానికగల కారణాలను వివరిస్తూ జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి యింకా 7 రోజులలోగా సంపవలసి ఉన్నదని ఆ తరువాత ప్రభుత్వం వాటిని పరిశీలించి ఆమోదించాక ఆ కారణాలను స్థాయి సలహా సంఘ పరిశీలనకు పంపుతారని తెలుస్తున్నది.

శ్రీ తేవర్ కొంతకాలంగా చేసిన ప్రసంగాలు తూర్పు రామనాథపురంలో జరిగిన కలహాలను పురస్కరించటానికి ఎంత వరకు కారణభూతములైనవని పోలీసు వారు పరిశీలించి ఆపైని తగు చర్య తీసుకోగలరనికూడా తెలుస్తున్నది.

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించు కొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
నూజివీడు	కృష్ణాగోదావరి
బ్రాహ్మణగూడెం	తూర్పుగోదావరి
జడ్చర్ల	హైద్రాబాద్

* * *

ప్రకటన

కంకిపాడు (కృష్ణాజిల్లా)లో ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు, శ్రీ యం. పోతరాజుగారి స్థానే శ్రీ యస్. కోటీశ్వరరావుగారు 5-10-57 నుండి మా న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

* * *

నందిగామ (కృష్ణాజిల్లా)లో ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ పి. దశరథరామయ్యగారి స్థానే శ్రీ యండు హనుమంతరావుగారు 2-10-57 నుండి మా న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

పైకునుండి సిద్ధముగా లభించును

రస్టన్

* హారిజాంటల్ ఆయిల్ ఇంజన్లు

(ప్రభుత్వమువారంగీకరించినవట్టీలోనున్నవి)

రస్టన్

* సెంట్రిఫ్యూగల్ పంపులు

మరియు

ఫెన్నర్స్

* కాటన్ & హెంప్ బెల్టింగ్స్

వివరములకు

GREAVESCOTTON & Co.Ltd.
19, Second Lind Beach,
MADRAS - 1.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

పని పేరు:—గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో కొత్తగా నిర్మింపబడిన భవనములలో మహాబందు రాళ్లు పరుచుట.

పై పుదహరించిన పనికి సీలుచేసిన టెండర్లు ఎల్. ఎస్. కంట్రాక్టు ఫారములో విజయవాడ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 31-10-57 తేదీ సా॥ 4 x॥ల వరకూ తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీరు గారికి దరఖాస్తు పెట్టుకొనవలయును.

	రు.న.పై.
1. టెండరుఫారము ఖరీదు	రు.08
2. ప్రథమ ధరావతు	7200/-
3. అదనపు ధరావతు	7200/-
4. టెండరుఫారముల నిమిత్తం దరఖాస్తుచేరుటకు ఆఖరు తేది	24-10-57

సం, సి. కృష్ణారెడ్డి,
సూ. ఇంజనీరు, విజయవాడ సర్కిలు

జీవితభీమావ్యాపారం

దక్షిణమండలంలో అత్యధికం

మద్రాసు, అక్టోబరు 9: దక్షిణమండలంలో మద్రాసులోకలిపి యీ పంచత్సరం సెప్టెంబరు 30 తేదీవరకు యితర ప్రాంతాలన్నిటికంటే అత్యధికంగా జీవితభీమా వ్యాపారణ సేకరణ జరిగినది. ఈ విషయాన్ని బొంబాయిలోని జీవిత భీమా కార్పొరేషను కేంద్ర కార్యాలయం ప్రజాసంబంధపు ఉద్యోగి శ్రీ పి. యు. ఓజా నిన్న యునైటెడ్ ఇండియా లైఫ్ భవనంలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

ప్రాంతీయ మేనేజరు శ్రీ కె. బాలసుబ్రమణ్యంకూడా యీ సభలో హాజరైనారు. ఈ పంచత్సరం వ్యాపార పోకడనుబట్టి జీవిత భీమా కార్పొరేషను యీ సంవత్సరాంతంలోగా రు 250 కోట్ల వ్యాపారాన్ని పూర్తి చేయగల్గుననే విశ్వాసం తమకుకలదని శ్రీ ఓజా చెప్పారు. వెనుక జీవిత భీమా వ్యాపారం ప్రైవేటు రంగంలో ఉన్నప్పుడు 1955 సం. రూ. 238 కోట్ల గరిష్ఠ వ్యాపారం జరిగి ఉండెనని ఆ ప్రమాణాన్ని యీ సంవత్సరం జీవిత భీమా కార్పొరేషను మించి పోవుననే నమ్మకం కలదని ఆయన అన్నారు.

దేశంలోనిఆయామండలాలుసాధించవలసిన ప్రమాణాలు సెప్టెంబరులో అంతమైన 9 నెలలలో జరిగిన వ్యాపార వివరాలను శ్రీ ఓజా యీ విధంగా ఉన్నదని వివరించారు.

ఉత్తర మండలం సాధించాల్సిన గరిష్ఠ ప్రమాణం రూ 40 కోట్లు జరిగి ఉన్న వ్యాపారం రూ 18 కోట్లు. మధ్య మండలం - రూ 50 కోట్లలో రూ 18 కోట్లు. తూర్పు మండలం రూ 66 కోట్లలో రూ 30 కోట్లు. దక్షిణ మండలం రూ 75 కోట్లలో రూ 39 కోట్లు. పశ్చిమ మండలం రూ 75 కోట్లలో రూ 29 కోట్లు. మిగిలిఉన్న మూడు నెలలలో అనుకొన్న గరిష్ఠ ప్రమాణాన్ని కార్పొరేషను సాధించగల్గుననే నూచనలు ఉన్నాయని శ్రీ ఓజా అన్నారు. దేశంలో అనేక అభివృద్ధి పథకాలు అమలు అవుతున్నందువల్ల ప్రజల జీవిత ప్రమాణము వృద్ధికాగల అవకాశం ఎక్కువగా ఉన్నదని తద్వారా ప్రజల వద్ద ఉంతే ధనాన్ని జీవితభీమా వ్యాపారంలోకి తిప్పి ప్రజాసేవ చేయటానికి జీవితభీమా కార్పొరేషనుకు ఎక్కువ అవ్వదం ఏర్పడగలదని యీ కృషీలో పత్రికలు సహకారం చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రాంతీయ మేనేజరు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం వందన సమర్పణం చేస్తూ భీమా క్లెయిములు పరిష్కారం తొందరగా జరపటానికి ప్రయత్నం జరుగుతోందని తగాదా క్లెయిములు తప్ప యితర క్లెయిములు కడు తొందరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇదివరకు ఇన్స్పెక్టర్లుగా వ్యవహరిస్తూ వచ్చిన ఉద్యోగులు ఈ సంత్సరం సాగించే వ్యాపార ప్రమాణాలనుబట్టి వారలను ఉన్నతస్థాయిలలో వర్గీకరణ చేయటానికి ప్రయత్నం జరుగుతోందని కూడా ఆయన చెప్పారు.

ఈసభకు అభివృద్ధి కార్యదర్శి శ్రీ యస్. స్వామినాథన్, డివిజనల్ మేనేజరు శ్రీ హెచ్. బలరామరావు అసిస్టెంటు డెవలప్‌మెంటు సెక్రెటరి శ్రీ ఆర్. రామణ్ణ హాజరైనారు.

మదరాసు వార్తలు

మదరాసు, అక్టోబరు 10: రాష్ట్రాశాసన మదరాసు గవర్నరు శ్రీ పాకాల వెంకట రాజమన్నారు 12 వ తేదీన రాజాజీ హాల్లో జిల్లాకలెక్టర్ల ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

* * *

మదరాసు ప్రభుత్వ అదనపు ఉపకార్యదర్శి శ్రీ యస్. జయరామన్‌ను మదరాసురాష్ట్ర ప్రధాన ఎన్నికోద్యోగిగా ఎన్నికల కమిషన్ నియమించింది.

* * *

సభాపతుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం మదరాసు ఎగువసభ అధ్యక్షుడు డా॥ పి. వి. చరియన్ 8 వ తేదీన జైపూర్ వెళ్ళారు.

శాసనసభల కార్యదర్శుల సమావేశంలో పాల్గొనేనిమిత్తం శాసనసభ కార్యదర్శి శ్రీ టి. హనుమంతప్ప, ఎగువసభ కార్యదర్శి శ్రీ సి. డి. పటరాజన్ ఇవ్వాళ బయలుదేరి జైపూర్ వెళ్ళారు.

* * *

మదరాసు ప్రభుత్వం శ్రీమతి ఇందిరారామదురైని అభయ గృహపర్యవేక్షకురాలుగా నియమించింది.

* * *

వైద్యశాఖ డైరక్టరు శ్రీ వి. ఆర్. కాయమనస్వామిని మదరాసు ఫౌర్మసీ మండలి అధ్యక్షుడుగా మదరాసు ప్రభుత్వం నియమించింది.

* * *

కేంద్రమంత్రి శ్రీ బి.యస్. దాతార్ గౌరవార్థం లోకసభ సభ్యుడు శ్రీ దావూద్ అలీమీర్జా కీల్పాకులో తమ బసవద్ద అల్పాహార విందుచేశారు.

* * *

తెలుగు మహాజన సమాజం సర్వసభ్య సమావేశంలో 1957-58 సంవత్సరానికి ఈ క్రిందివారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: శ్రీ జలగం సుబ్రహ్మణ్యం వాయిదు, ఉపాధ్యక్షులు: శ్రీ జె. యస్. శాస్త్రి, శ్రీ కె. వి. జయరామాయుడు, కార్యదర్శి: శ్రీ ఉ. కాళీశంకర్, సంయుక్త కార్యదర్శి: శ్రీ యస్. ఆర్. పి. పారథి, కోశాధికారి: శ్రీ వి. యస్. ఆర్. వసిష్ఠ, సభ్యులు: శ్రీయుతులు వి. రామసుబ్బారెడ్డి, జి. యల్. ఎన్. రావు, ఎస్. వెంకటరత్నం, యస్. డి. ఎ. కుమారరెడ్డి, జి. లక్ష్మీనారాయణ, జి. వి. రామమూర్తి.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

భారత ప్రభుత్వం గుర్తింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 9: కలకత్తాలో ఒక స్టాక్ ఎక్స్ఛేంజిని గుర్తించాలనీ, అగుర్తింపు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజికి వర్తింపచెయ్యాలనీ భారత ప్రభుత్వం నిశ్చయించారు. ఈ గుర్తింపు రేపు అక్టోబరు 10 మొదలుకొని ర సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది.

కమ్యూనిస్టు పార్టీ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థలో కొన్ని మార్పులు చెయ్యడానికి జనవరి ఆఖరి వారంలో అమృతసర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ అత్యవసరసమావేశం జరుగుతుంది.

ఈవిషయంలో పొలిట్ బీరో చేసిన సూచనలు పరిశీలించిన పిమ్మట కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ఈ వేళ ఈ నిర్ణయం చేశారు.

ప్రస్తుతం కేరళలో కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వం సాగుతున్నది. అదీగాక కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటులో ఒక జాతీయమైన ప్రతిపక్షంగా వ్యవహరింపవలసి ఉన్నది. ఈ కారణాల వల్ల కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థలో మార్పులు చెయ్యవలసిన అవసరం కలిగిందని తెలుస్తున్నది.

ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీ కేంద్రాలను శాఖలుగా మారుస్తారు. పార్టీ యూనిట్లను జిల్లా, రాష్ట్ర, కేంద్రాల అంతరువులలో తిరిగి నిర్మిస్తారు. కమ్యూనిస్టు పార్టీని బాగా విస్తృతం చెయ్యడానికి ఈ మార్పులు అవసరమైనవి.

పాలఘాట్ సమావేశానికి కమ్యూనిస్టుపార్టీలో లక్ష 50 వేలమంది సభ్యులున్నారు. ఈ సంవత్సరాంతానికి ఈ సంఖ్య రెండులక్షల వరకు పెరగవచ్చునని అనుకుంటున్నారు.

కేంద్ర సంఘసమావేశంలోమాస్కోలోజరుగబోయే అక్టోబరు విప్లవ దినోత్సవానికిరెండు సభ్యులుగల ఒక ప్రతినిధి వర్గాన్ని పంపించాలని నిశ్చయించారు. ఈ ప్రతినిధివర్గంలో ఈ క్రిందివారు సభ్యులు: శ్రీ అజయఘోష్, శ్రీ ముజఫర్ అహమ్మద్, శ్రీ సోహన్‌సింగ్ జోష్, శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ భూపేన్ గుప్తా, శ్రీ ఎమ్. బసవపున్నయ్య, శ్రీ యమ్. యన్. గోవిందన్ నాయర్, శ్రీ రావి నారాయణ రెడ్డి. చివరి అయిదుగురు పార్లమెంటు సభ్యులు.

మంత్రి ప్రతివానికి సేవకుడు కాదు

దేశానికి మాత్రమే సేవ

బలంపురం, అక్టోబరు 4: మంత్రులు ప్రతివానికీ సేవకులు కారనీ, దేశానికి మాత్రమే చేసేపనిచేస్తారని ప్రజలు గుర్తించవలసిందిగా విద్యామంత్రి శ్రీ లింగరాజ్ పణిగ్రాహి రంధాగ్రామంలో జరిగిన స్వాగతసభలో విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వంనుంచి సహాయంకోరేముందు తమ బాధ్యతలు ఎంతవరకు నెరవేర్చినది ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలని కోరారు.

తరువాత గోలంత్రి గ్రామం సందర్శించారు. ఉన్నతపాఠశాల అభివృద్ధికి రూ 27 వేలు కావాలని పాలకవర్గం కోరింది, మంత్రి సమాధానమిస్తూ ఉన్నత పాఠశాలను ప్రాతిపదిక విద్యా విధానంద్వారా అభివృద్ధి చేసుకోవాలని సలహా ఇచ్చారు.

రోటరీ ఆదర్శాలు: రాజకిశోర్ వివరణ

బరంపురం, అక్టో 8: రోటరీక్లబ్ సమావేశం యీ నెల 1 న జరిగింది. 325 జిల్లా పరిపాలకులు శ్రీ రాజకిశోర్ ప్రసాద్ ప్రసంగిస్తూ రోటరీ ఆశయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సభ్యులను కోరారు. దైనందిన జీవితంలో ఇంట్లో, సమాజంలో, ప్రతిచోట, మానవ సేవాధర్మం అలవర్చుకోవాలని, హృదయం, మనస్సు,అందుకు అంకితం కావాలనికోరారు. స్వార్థరహిత సేవయే రోటరీలక్ష్యమన్నారు. స్వీకారాయలు నిర్మాణించాలని సూచించారు. వృత్తి వ్యాపారాలలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలని కోరారు.

1957-58 రోటరీ జిల్లా మహాసభ రంగూన్‌లో వచ్చే ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు జరుగుతుందని సభ్యులు తప్పక పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బాల బాలికలకు, పేదలకు, ఇక్కడ శాఖ చేస్తున్న సేవనూ ప్రశంసించారు.

మరునాడు రోటరీ యువజనోత్సవాలను శ్రీ కిశోర్ ప్రారంభించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు

హైదరాబాదు, అక్టోబరు 10: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా నియమితులైన శ్రీ డి. ఎస్. రెడ్డి నవంబరు 15 వ ఆప దవిలో ప్రవేశిస్తారని తెలిసింది. శ్రీ డి. ఎస్. రెడ్డి ఇదివరలో విద్యాశాఖ డైరెక్టరుగా పని చేసి విరమించారు.

రేవులలో రద్దీ తగ్గింది

రవాణాశాఖ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 9: ఒక్కవిశాఖ రేవులో తప్ప బొంబాయి, మద్రాసు రేవులలో రద్దీ బాగా తగ్గిందని, రెండు మూడు వారాల్లో కలకత్తా రేవులలో కూడా పరిస్థితి మామూలుకు వస్తుందని రవాణాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్.ఎల్. గుప్తా ఇవాళ చెప్పారు.

ఈ రేవులలో సరకు ఎగుమతి దిగుమతులకు నౌకలు ఇప్పుడు ఆట్టే వేచి ఉండడం లేదని, కలకత్తా రేవులో సెప్టెంబరు 19 న 14 దిగుమతి నౌకలు 8 ఎగుమతి నౌకలు మాత్రమే వేచి ఉన్నాయని ఆగస్టులో పోల్చిచూస్తే ఇది చాలా తక్కువని శ్రీ గుప్తా అన్నారు.

ఆగస్టు 9 న 34 దిగుమతి నౌకలు, 24 ఎగుమతి నౌకలు రేవులో స్థలంలేక వేచి ఉన్నాయి.

క్రితం 15 రోజులుగా బ్యాంకు సిబ్బందిసమ్మెవల్ల, రేవు సమీపంలో పెద్దపెద్ద కారటాలు లేస్తున్నందువల్ల కొంత ఇబ్బందిగావుంది. అయినా ఈ సెలాఖరులోగా ఇదంతా చక్కబడుతుందని ఆశిస్తున్నానన్నారు.

విశాఖరేవులో ఖనిజం ఎగుమతి నౌకలు చాలా వేచి ఉన్నాయి. ఇందులో 15 పెద్ద నౌకలు 8 చిన్న నౌకలు. ఇక్కడ రద్దీ తగ్గలేదు అని శ్రీగుప్తా చెప్పారు.

రేవులలో రద్దీతగ్గించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలన్నీ ఆయన వివరించారు.

సరుకు ఎగుమతి దిగుమతులకు ఉపయోగించే సామాగ్రికొనుగోలుకు అధికార్ల సంఘం ఒకటి పనిచేస్తోందని, సామాగ్రినిచూచి వచ్చితే అక్కడికక్కడే కొనేస్తుందని వెల్లడించారు.

శ్రీ గుప్తా విదేశీ నౌకా వ్యాపారుల సలహాసంఘ సమావేశంలోమాట్లాడుతూ పై విషయాలు చెప్పారు.

పాకిస్తాన్ మంత్రి తల్వారుకు స్వస్తి

పశ్చిమ పాకిస్తాన్‌ను విడగొట్టాలన్నందుకు

లాహోరు, అక్టోబరు 9: వచ్చే సంవత్సరం ఎన్నికలు జరిగే యీ లోపునే, పశ్చిమ పాకిస్తాన్‌ను విడగొట్టాలని అంటున్నందుకు, పాకిస్తాన్ దేశీయాంగ మంత్రి పదవి నుంచి తల్వారుకు మంత్రి పదవి పోతున్నది. ప్రధాన మంత్రి శ్రీ సురావర్దీ రేపు కరాచీ వెళ్లగానే, శ్రీ తల్వారును రాజీనామా ఇచ్చి వెళ్ళమని ఆజ్ఞనిర్ణయించినట్లు తెలిసింది. పశ్చిమ పాకిస్తాన్ రాష్ట్ర శాసనసభ, ఆరాష్ట్రాన్ని విడగొట్టాలని సెప్టెంబరు 17 న తీర్మానంచేసినది లగాయతు, ఈ యిద్దరికి యీ విషయంపై పరిపడడంలేదు. పశ్చిమ పాకిస్తాన్ విడగొట్టడంవల్ల కాదని సురావర్దీ, ఎన్నికల యీలోపుగానే విడగొట్టాలని శ్రీ తల్వారు అంటున్నారు.

శ్రీ తల్వారు రిపబ్లికన్ పార్టీ మనిషి. సురావర్దీతో తగాదా వచ్చేట్లయితే ఏ పంథా అవలంబించాలి అనే విషయంపై కేంద్ర ప్రభుత్వంలోని తమ మంత్రులతో చర్చించడానికి డా॥ ఖాన్ సాహెబ్ వాయవ్య సరిహద్దు రాష్ట్రం రిపబ్లికన్ పార్టీ నాయకులు యీరాత్రి కరాచీ వెళ్ళారు.

పశ్చిమ పాకిస్తాన్ సమస్యపై తన రిపబ్లికన్‌లతో చీలిపోయానని బహిరంగంగా చెబుతూ అపార్టీని తీవ్రంగా విమర్శించడంతో, కేంద్రంలో అవామీ రిపబ్లికన్ మిత్రమండలి ప్రభుత్వం ఇక ఆట్టే కాలం సాగదని రాజకీయ అభిజ్ఞులు చెబుతున్నారు.

ధరనుబట్టి పత్రికల పుటలు

ఈ నెలలోనే ప్రభుత్వ ప్రకటన

బొంబాయి, అక్టోబరు 10: "వార్తా పత్రికలకు ధరనుబట్టి పుటలు నిర్ణయించే పద్ధతిని ఈ నెలలోగానే ప్రకటించగలనని అనుకొంటున్నాను" అని భారత ప్రభుత్వ సమాచారశాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ ఇవాళ చెప్పారు.

డా॥ కేస్కార్ ఢిల్లీనుంచి విమానంలో ఇవాళ ఇక్కడికి వచ్చారు. విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పై విషయం చెప్పారు.

కడపలో సభ

కడప, అక్టోబరు 9:—

ఇస్లామ్ మత, ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవం సందర్భంలో కడపలో జరిగిన సభకు మంత్రి సంజీవయ్య అధ్యక్షత వహించారు. సమాచార శాఖ మంత్రి శ్రీ మెహ్దీనవాజ్ జీయుతులు పి. హనుమంతాచారి, పి. వెంకటసుబ్బయ్య. మౌల్వీ మహమ్మద్ ఉమర్ సాహెబ్ అమీర్ కూడా సభకు వచ్చారు.

మహమ్మదు ప్రవక్త ప్రబోధాలను ఆచరించవలసినదిగా ప్రజలకు మంత్రి సంజీవయ్య విజ్ఞప్తిచేశారు.

మామూలుగా ప్రతి సంవత్సరమూ ఈసభకు జిల్లా కలెక్టరు అధ్యక్షతత వహించేవారు. ఈయేడు మాత్రం సంక్షేమశాఖ మంత్రి అధ్యక్షత వహించారు.

దేశాభ్యున్నతికి వ్యవసాయం ప్రధానమని విస్మరించవద్దు

రైతులకు సంక్షేమ మంత్రి విజ్ఞప్తి

కడప, అక్టోబరు 9: "వ్యవసాయాన్ని బాగా అభివృద్ధిచేసి పంటలు ఎక్కువగా పండించండి. మన దేశ ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం చాలా ముఖ్యమైందని మరచిపోకండి. దేశాభ్యున్నతిదృష్ట్యా, దేశంలోని ప్రజలందరికీ సరిపోయే ఆహారధాన్యాలను పండించడం అత్యవసరమని గమనించండి" అని సుంకేసులగ్రామంలో ప్రత్యేక గ్రామవాయకుల శిక్షణశిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ సంక్షేమశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు. సభకు కడప పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షతవహించారు. ఒకసారి జాతీయాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగినతరువాత ఇంకా బాగా ఆయా పనులను జరిపించే కేంద్రంగా చెన్నూరు జాతీయవికాసకేంద్రాన్ని మార్చారు. ఆ కేంద్రంలో సుంకేసుల గ్రామం కూడా ఉన్నది.

సమాజాభివృద్ధి కార్యక్రమాలూ, జాతీయవికాస కార్యక్రమాల లక్ష్యాలను సభలో మంత్రి సంజీవయ్య వివరించారు. ఇంకా ఇట్లా చెప్పారు: "ఎంత పట్టి పట్టి లెక్కవేసినా స్థానికాభివృద్ధి పథకాలుగా ఈ జిల్లాలో చాలా అభివృద్ధిపనులు చాలా బాగా జరిగినవి. ప్రజల సహకారంతో, జిల్లా కలెక్టరూ, ప్రణాళికలశాఖాధికారి ప్రోత్సాహంగా ఇకముందుకూడా ఇదే విధంగా పనిచేస్తారని ఆశిస్తున్నాను."

నీటిపారుదల సౌకర్యాలను ఏర్పాటు చేయవలసినదిగా అడిగిన కోరికను ప్రభుత్వం పరిశీలిస్తుందని గ్రామస్థులు సమర్పించిన విజ్ఞప్తులకు మంత్రి సమాధానం చెప్పారు.

మామూలు శిక్షణగాక వ్యవసాయశాస్త్రం-పశుపోషణ వ్యవహారాలలో విశేషాంశాలను నేర్పడమే ఈ శిక్షణ ప్రత్యేకత అని జిల్లా ప్రణాళికలశాఖాధికారి శ్రీ రామ్‌సింగ్ వివరించారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీమతి నాగరాజన్ కూడా ప్రసంగించారు.

స్థానికాభివృద్ధి పనులను జరపడంలో మొత్తం రాష్ట్రంలో 1956-57 లో కడపజిల్లాకు ద్వితీయస్థానం లభించిందని శ్రీ మహమ్మద్ రహంతుల్లా వివరించారు. ఇంకా ఇట్లా చెప్పారు: "మొత్తం 41 పాఠశాలల భవనాలను నిర్మించారు. 218 బావులను తవ్వి, 55 రోడ్లను నిర్మించారు; ఒక గడియారస్తంభాన్ని నిర్మించారు. ఈ పనులన్నింటికీ ప్రజలు విరివిగా విరాళాలు ఇచ్చారు. సామగ్రిని సమకూర్చడం పనులలో ఉత్సాహంగా పాల్గొన్నారు."

అభివృద్ధిశాఖ ఉద్యోగుల సహకారంతో జిల్లా ప్రచారశాఖోద్యోగి శ్రీ పి. రంగనాథం వైజ్ఞానిక కార్యక్రమం ఏర్పాటు చేశారు.

"ఒకే ఆధ్యాత్మిక దృష్టి: ఒకేలక్ష్యం"

కేరళ గవర్నరు ప్రబోధం

త్రివేండ్రమ్, అక్టోబర్ 10: దేశ్వరు ఆచరణలు, పూజా విధానాలు అమలులోఉన్న మనదేశంలో అంతటా ఒకే ఆధ్యాత్మిక దృష్టి, ఒకే లక్ష్యము అంతర్గతమై ఉన్నాయని. కేరళ గవర్నరు శ్రీ బి. రామకృష్ణరావుతో పేళ్ళ ఇక్కడిమూడవ వైవిధ్యాంత సమావేశానికి ప్రారంభోపన్యాసం చేస్తూ అన్నారు.

ఈ సమావేశం తిరువాడుతూరై అధీకం అధ్వర్యంలో జరిగింది. డాక్టరు బి. రామకృష్ణరావు తమ ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇలాగ చెప్పారు:

"మనదేశంలోతాత్త్వికసిద్ధాంతాలన్నీ వేదాలలోను ఉపనిషత్తులలోను ప్రారంభమైనవి. దేశ్వరు మతాల ప్రాథమిక సూత్రాలన్నీ వేదాలలోను, ఉపనిషత్తులలోను ఉన్నాయని అంటున్నారు.

మన మత పంథల ఆచార్యులీవాడు మన పరిసరాల కనుగుణంగా ప్రజల దృక్పథం పునరుజ్జీవింపచెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ఎంతైనా ఆనందింపదగిన విషయం. అనేకమైన మతాలు, కులాలు, వర్గాలు ఉన్న మనదేశంలో ప్రభుత్వం మతి ప్రసక్తి లేకుండా వ్యవహరించక తప్పదు."

ఆకాశవాణి

ఆదివారం, అక్టోబరు 13

హైదరాబాద్ (411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 కర్ణాటక సంగీత పాఠం 7-30 గీతావళి 7-45 వ. వా. 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 ఫుజల్ 9 పిల్లల కార్యక్రమం (హిం దీ) 9-45 నేటి వినోదకార్యక్రమం 10-15 విరామ సంగీతం 10-20 గీతావళి 10 వి. ఎస్. లక్ష్మీనారాయణ్ 11 వీణ: ఎం. జగన్నాథరావు.

మ॥ 12-30 ఫిల్మ్‌గానే 12-50 సు. వా. 1 మరాటీలో కార్యక్రమం 1-45 వీణ 1-50 తె.వా. 2 శాస్త్రీయసంగీత్ 2-15 బాలవినోదం.

సా॥ 5-30 గీత్, ఫుజల్ 5-45 హాసన్ మహమ్మద్ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామసీమ 7 తె వా. 7-15 గ్రామసీమ 7-30 వీణ: ఎం. జగన్నాథరావు 8-30 ఢిల్లీ సుంచి రిలే 8-45 సుగమ సంగీత్ 9 ఆం. వా. 9-15 ఉ వా. 9-30 రసమయి: ప్రసంగం (విజయవాడనుంచి రిలే) 9-45 గీతావళి, 10 వి. ఎస్. లక్ష్మీనారాయణ్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు 6-40 భక్తిరంజని 7 తె వా. 7-15 జగజ్యోతేట ఖాసీమ్ సాహెబ్ 7-45 సంగీతశిక్షణ 8ఆం. వా 8-15 హిం వా. 8-30 సుప్రభాతం: సంస్కృత కార్యక్రమం (ఢిల్లీనుంచి రిలే.)

మ॥ 1 ఆకాశవాణి వాద్యగోష్ఠి (మద్రాసునుంచి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం 1-40 హిం వా. 1-50 తె వా. 2 సుగమసంగీత్ 2 15 బాలవినోదం (హైదరాబాదునుంచి రిలే.)

సా॥ 5-30 పి. సీతాదేవి 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 సుగమసంగీత్ 8 పి. సీతాదేవి 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-45 శాస్త్రీయసంగీత్ 9 ఆం. వా. 9-15 సుగమసంగీత్ 9-30 రసమయి 9-45 శాస్త్రీయసంగీత్ 10 పి. సత్యనారాయణ: వయొలిన్ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ) (319.1 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 వాద్య సమ్మేళనం 7-15 తె. వా. 7-30 వి. బి. శారద వి. బి. సీత.

మ॥ 1 ఆకాశవాణి వాద్య గోష్ఠి 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా. 2-10 సుగమ్ సంగీత్ 2-30 కె. సి. కాళిదాస్ (తిరుచ్చినుంచి రిలే) 3 సంధ్యారంజనం శ్రీనివాసరావు.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 వి. రామఅయ్యర్ 6-05 ప్రాంతీయ వా. (తమిళం) 6-15 గీతమాలిక 7-15 తె. వా. 7-30 బి బలె 7-45 ధర్మపురం పి. స్వామినాథన్ భక్తిగీతావళి (తిరుచ్చినుంచి రిలే) 8-30 రామనాథపురం ఎ. వేణుగోపాల్ వయొలిన్ 9 సుగమ్ సంగీత్ 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి) (211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 (ఎ) బలె 7 తె. వా॥ 7-15 పాపామలర్ (తమిళం) 8 ఆం. వా॥ 8-15 మలయాళ రూపకం 8-30 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమం 8-45 ప్రతిధ్వని కన్నడ వాటిక.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 1

"సహకార సంస్థలను అనధికార సభ్యులే నిర్వహించుకోవాలి"

ప్రభుత్వ జోక్యం తగదని సలహా

కడప, అక్టోబరు 9: "సహకారసంస్థల పాలకవర్గాలను రద్దుచేసి, ప్రభుత్వం నియమించే సభ్యులతో ఆయా సంస్థలను నిర్వహించడం సహకార సిద్ధాంతాలకే విరుద్ధం. కనుక సభ్యులు ఎన్నుకునే పాలకవర్గం ఎంత త్వరగా ఆయాసంస్థల నిర్వహణను తీసుకుంటే అంతమంచిది" అని సహకారశాఖ మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ అన్నారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు వెంట రాగా సహకార శాఖ మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ ఆదివారం ఇక్కడికి వచ్చారు. సహకార సంస్థల ప్రతినిధులూ, ఉత్తర, దక్షిణ కడప జిల్లాల డిప్యూటీ రిజిస్ట్రార్లూ, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యేకాధికారి, కడప పురపాలక సంఘం అధ్యక్షుడూ, స్థానిక శాసన సభ్యులూ, పార్లమెంటు సభ్యులూ తదితర అధికార అనధికారులు స్వాగతం చెప్పారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు మంత్రి వెళ్లిగా ఆ బ్యాంకును ప్రభుత్వం రద్దు చేసిన కారణాలను బ్యాంకు ప్రత్యేకాధికారి శ్రీ యస్. సుబ్రహ్మణ్యం ఇట్లా వివరించారు.

"తక్కువ వడ్డీకి విరివిగా అప్పులు ఇచ్చే పథకం ప్రకారం లభించిన డబ్బును బ్యాంకు పాలక వర్గం విరివిగా అప్పులుగా ఇచ్చింది. వాటిమీద తగినంత అదుపు ఆనేది లేకపోయింది. పంటిని ఎవరూ సక్రమంగా అజమాయిషీ చేయ లేదు. వీటిపర్యవసానంగా డబ్బును పాలక వర్గ సభ్యులూ, ఇతర సభ్యులూ దుర్వినియోగం చేసి, డబ్బంతా కొంతిమంది చేతులలో నిలిచిపోవడం జరిగింది. అంతేగా వర్షాభావ పరిస్థితులు వచ్చినవి. అప్పులు తీసుకున్న వారికి అసౌకర్యం కలిగించడం ఎందుకని అప్పులు వసూళ్ళకు సహకార శాఖ వాయిదా వేసింది. డబ్బును వసూలు చేసేందుకు ఎవరిమీదా ఒత్తిడి తీసుకు రాలేదు. మధ్యవర్తి పరిష్కారానికి ఈ వ్యవహారాన్ని పంపించలేదు. ఈ విధంగా వ్యవహారం కొనసాగినందున అప్పులు ఎక్కువైనవి. అంతేకాక ఈ బ్యాంకుకు ప్రధాన బ్యాంకు వరపడిని నిరాకరించడం జరిగింది. దీని భరితంగా కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా ఉన్న సహకార సంఘాలకు చిక్కులు వచ్చినవి. బ్యాంకునుంచి మళ్ళీ అప్పు లభించే వీళ్ళు కనిపించినందున ఇదివరకు తీసుకున్న అప్పులను బ్యాంకుకు చెల్లించడం నిష్ప్రయోజనమని అప్పటికే అప్పులు తీసుకున్నవారు భావించారు. ఆ డబ్బును వ్యవసాయ పనులకు వినియోగించుకున్నారు."

"పైన వివరించిన కారణాలన్నింటి వల్లా అప్పులు ఎక్కువైనవి. కిక్కిక్కిమించిన బాకీలు లేవనవి. రాష్ట్ర సహకార బ్యాంకు ఒత్తిడి కారణంగా చివరికి కేంద్ర సహకార బ్యాంకును రద్దుచేయడం జరిగింది."

"శాసనం ప్రకారం బ్యాంకును రద్దు చేసిన తరువాత పాలక వర్గాన్ని ఏర్పాటు చేయవలసిన గడువు పూర్తి అయింది. పరిస్థితులన్నీ సక్రమంగా ఉంటే సభ్యులు ఎన్నుకునే పాలక వర్గానికి బ్యాంకును వీలయినంత త్వరగా ఒప్పగించాలని ప్రభుత్వం అనుకుంటోంది."

ఆ తరువాత బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిని ప్రత్యేకాధికారి వివరించారు.

పాలక వర్గాన్ని ఏర్పాటు చేయడం ప్రస్తుత అసంతృప్తికర పరిస్థితులలో వీలుకాకపోతే సలహా సంఘాన్ని ఏర్పాటు చేయవలసినదిగా శాసనసభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య సూచించారు.

శ్రీయుతులు వి. ఆర్. గోపాలకృష్ణ, కె. రామచంద్రరావుగారలు కొన్ని సలహాలు చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులే ఎప్పుడూవుండేటట్టు చూడరాదని సహకారశాఖ మంత్రి శ్రీ మెహిదీనవాజ్ అన్నారు. ఇంకా ఇట్లా అన్నారు: "సహకార సంస్థలను రద్దుచేసి వాటి వ్యవహారాల నిర్వహణకు ప్రభుత్వం సభ్యులను నియమించే పద్ధతి సహకార సిద్ధాంతాలకే విరుద్ధం. ఈసారి బ్యాంకు సర్వసభ్య సమావేశం జరిగిన తరువాత సహకార సిద్ధాంతాలకు అనుగుణంగా సహకార సంస్థలను నిర్వహించే బాధ్యతను తీసుకోవలసిందిగా సహకారోద్యమ కార్యకర్తలందరికీ విజ్ఞప్తిచేస్తున్నాను. బ్యాంకునుంచి తీసుకున్న అప్పులన్నింటినీ త్వరగా చెల్లించవలసినదిగా సభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

పీడిత ప్రజల ఆశాజ్యోతి బాపూ

జయంతి సభలో జోహార్లు

విజయవాడ, అక్టోబరు 8: మహాత్మా గాంధీ జయంత్యుత్సవాల సందర్భంలో గతరాత్రి బహిరంగ సభ జరిగింది. శ్రీ సుంకర కవికారావు అధ్యక్షత వహించారు.

శ్రీ రేపాల బుచ్చి రామయ్య (శ్రేష్ఠి) ప్రసంగిస్తూ పూరి గుడిసెలోని బీదప్రజలను ఉద్ధరించడానికే మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారని, శ్రీ నెహ్రూ ఆలక్ష్య సాధనకే కృషి చేస్తున్నారు గనుక దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ప్రజలు విరివిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. హరిజనులకు వెలుసుబాట చూపారని మహాత్మునికి జోహారు అర్పించారు. ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు దీక్షు బూనాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ జె. రాధాకృష్ణా రెడ్డి తమరస్వీయ పర్యటనా అనుభవాలు వివరిస్తూ అది భూతల స్వర్గం ఏమీ కదన్నారు. అక్కడా రైళ్లల్లోను, సినిమాలలోను, తిరగటులున్నాయని, సంపాదనలో వ్యత్యాసాలు కలవని చెప్పారు. జాతీయ సంస్కృతి సంప్రదాయాలు, నాయకులను గౌరవించడం నేర్చుకోవాలని కోరారు.

అధ్యక్షులు మాట్లాడుతూ శ్రీ నెహ్రూ నాయకత్వాన దేశం సాధిస్తున్న పురోభివృద్ధిని, అర్జిస్తున్న పేరు ప్రఖ్యాతులను వివరించారు.

మొన్న శ్రీ యం. ఎ. కరీం సాహెబ్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ అక్కినేని భాస్కరరావు ప్రసంగిస్తూ యువజన కాంగ్రెసు బాధ్యతలు తెలిపారు.

ద్వేషాలకు, కులమత విభేదాలకు తావివ్వరాదన్నారు.

శ్రీ కోటిలింగం భారత నాట్య ప్రదర్శన జరిగింది. ర. స. వ. సమాఖ్య నాటకం ప్రదర్శించారు.

పెదప్రోలు సూర్యనారాయణరావు జన్మదినోత్సవం

విశాఖపట్టణం, అక్టోబరు 8: ప్రఖ్యాత సంఘసేవా కార్యకర్త శ్రీ పెదప్రోలు సూర్యనారాయణరావు 66 వ జన్మదినోత్సవం ఇటీవల పత్తనమందిరంలో జరిగింది.

సభకు పురపాలక సంఘ సభ్యుడు శ్రీ కొల్లూరు జానకిరామయ్య అధ్యక్షత వహించారు. పట్టణంలోని ప్రముఖ వర్తకులు, న్యాయవాదులు, కవులు, పండితులు, కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు. సన్మాన సంఘ కార్యదర్శులు శ్రీయుతులు పి. ఆదినారాయణమూర్తి, జి. ఎల్లయాచార్యులు శ్రీ సూర్యనారాయణరావుకు పట్టువస్త్రాలు, చందన తాంబూలాలు సమర్పించారు. శ్రీయుతులు వరహాలు, ఎన్. సుబ్బరాయశాస్త్రి, వి. చలమయ్య, ఎల్లయాచారి, ఎం. సంజీవరావు మొదలైనవారు హిందూ మహాసభ, సంస్కరణ వివాహమహోద్యమం మొదలైన వాటిలో శ్రీ సూర్యనారాయణరావు చేసిన కృషిని ప్రశంసించారు.

శ్రీ సూర్యనారాయణరావు తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞత తెల్పారు.

సంపాదకునిపై నేరారోపణ

కోర్టుకు హాజరవాలని మేజిస్ట్రేటు ఆజ్ఞ

హైదరాబాదు, అక్టోబరు 9: 'హనుమాన్ రాజ్యం' అనే స్థానికఉర్దూ దినపత్రిక మాజీ సంపాదకుడు శ్రీ అబిల్ జియా సలబుద్దీన్ స్వయంగా కోర్టుకు వచ్చి తనపై వున్న నేరారోపణలకు జవాబు చెప్పవలసిందని నగర మేజిస్ట్రేటు ఇవాళ ఆజ్ఞ ప్రకటించారు.

ఇదివరలో అనేక సమన్లు, అరెస్టు వారంట్లుకూడా జారీ చేశారు. కాని ఆ సంపాదకుడు పరారీలో ఉన్నాడని, అవన్నీ తిరిగి వచ్చాయి. అందుచేత మేజిస్ట్రేటు ఇవాళ ఆజ్ఞ ప్రకటించాల్సి వచ్చింది.

శ్రీ అబిల్ జియా సలబుద్దీన్ పై నేరం మోపడానికి కారణం పై దినపత్రికలో వ్రాసిన మూడు సంపాదకీయాలు "కాంగ్రెసుకు జీవించే హక్కు లేదు" "గూండాయిజం తప్ప కాంగ్రెసుకు మరో కార్యక్రమంలేదు" "ఈ రోజున కూడా కాంగ్రెసు అస్పృశ్యతను ప్రోత్సహిస్తోంది" అన్న శీర్షికలతో ఈ సంపాదకీయాలు వ్రాశాడట. ఈ సంపాదకీయాలు అభ్యంతరకరమైనవంటూ 1958 లో నగరపోలీసు కమీషనర్ శిక్షాస్మృతి 153 (ఎ) నిబంధనక్రింద ఫిర్యాదు దాఖలు చేశారు. జిల్లా మేజిస్ట్రేటు ఈ అభియోగం విచారించి, కాంగ్రెసు ఒక రాజకీయ సంస్థ. రాజకీయ సంస్థపై ఇలా విమర్శలు చేయడం 153 (ఎ) నిబంధన వర్తించే నేరం కాదు అంటూ ముద్దాయిని విడుదల చేశారు.

జిల్లా మేజిస్ట్రేటు తీర్పుపై వెనుకటి హైదరాబాదు హైకోర్టులో పునర్విచారణకు ప్రభుత్వం దరఖాస్తు చేయగా ఆదరఖాస్తును అంగీకరించి, ముద్దాయిపై నేరాలుమోపాలని, హైకోర్టు ఉత్తర్వు చేసింది.

అనంతరం ముద్దాయికి ఎన్నో సమన్లు వారంట్లు జారీ చేశారు. కాని ముద్దాయి పత్తా కనిపించలేదు.

పింఛన్ దార్లకు కరువుభత్యం కోత

56 నవంబరు 1 తర్వాత వారికే వర్తింపు

హైదరాబాదు, అక్టోబరు 10: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొలువు నుండి విరమించిన తెలంగాణా ఉద్యోగులకు కరువుభత్యం తగ్గిస్తూ, సెప్టెంబరు 26 న జారీచేసిన ఉత్తర్వును ప్రభుత్వం ఇప్పుడు సవరించింది. ఈసవరణప్రకారం కరువుభత్యం తగ్గింపు 1956 నవంబరు 1 న గాని, ఆ తరువాత గాని ఉద్యోగం విరమించిన తెలంగాణా ఉద్యోగులకేవర్తిస్తుంది. వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం నుండి 1956 నవంబరు 1 పూర్వమే ఉద్యోగం విరమించిన వారికి కరువుభత్యం తగ్గింపు ఉండదు. ఇదివరకు యే ప్రకారం ఇస్తున్నారో, ఇక ముందు ఆ ప్రకారమే ఇస్తారు.

జాతీయ కాశ్మీర్ సంఘం

తాత్కాలిక సంఘం ఏర్పాటు

హైదరాబాదు, అక్టోబరు 10: జాతీయ కాశ్మీర్ ఫ్రంట్‌ను అఖిల భారత వుద్యమంగా మార్చే నిమిత్తం నిన్న శ్రీ సిరాజుద్దీన్ బాబూఖాన్ సమావేశకర్తగా ఒక తాత్కాలిక సంఘం ఏర్పడింది.

ఇందులో శ్రీయుతులు అల్లాపిచ్చై (మదరాసు) మీర్ అహమ్మదలీఖాన్ (హైదరాబాదు) మహాబాబ్ అలీఖాన్ (కర్నూలు) సాలెభాయి అబ్దుల్ ఖాదర్ (బొంబాయి), సలాంఖాన్ (కర్నూలు), ఆబూ యూసఫ్ (హైదరాబాద్), యం. యం. హనీఫ్, సయ్యద్ రెహమత్ అలీ, మహమ్మద్ మరూఫ్, కర్నల్ జబ్బార్ సభ్యులుగా వున్నారు.

హైదరాబాదులో అఖిలభారత సమావేశం జరపటానికి ఈ తాత్కాలిక సంఘం సన్నాహాలు చేస్తోంది.

భద్రాచలం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుచెయ్యాలి

కోయసేవాసంఘం విజ్ఞప్తి

భద్రాచలం, అక్టోబరు 7: భద్రాచలం ప్రధానకేంద్రంగా కొత్తజిల్లాను ఏర్పాటుచేయవలసినదిగా ఇటీవల జరిగిన సమావేశంలో కోయసేవాసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. సమావేశానికి శ్రీ టి. జి. యస్. సుందరరావు అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీ జి. సుబ్బారావు ఇట్లా చెప్పారు: "తూర్పు గోదావరి జిల్లా చాలా పెద్దది. మన్యప్రాంతానికి జిల్లా ప్రధానకేంద్రం కాకినాడ చాలా దూరం. కనుక పరిపాలన ఇంకా బాగా జరగాలంటే తూర్పుగోదావరి జిల్లాను విభజించక తప్పదు. భద్రాచలం, నూగూరు, చోడవరం, యల్లవరం, బూరుగంపాడు, పాల్వంచ తాలూకాలతో భద్రాచలం ప్రధాన కేంద్రంగా కొత్తజిల్లాను ఏర్పాటు చేయడం అవసరం."

పశువైద్య కేంద్రంలో చికిత్సకుని నియమించాలి

వేడపాలెం, అక్టోబరు 8: గ్రామ పంచాయతీ ఆధ్వర్యాన ప్రాథమిక పశువైద్య కేంద్రస్థాపనకు జులై 17 నాటికి అనుమతులు వచ్చినా ఇంతవరకు చికిత్సకుని నియమించనందుకు విచారం వెల్లడిస్తూ ఇకనైనా శ్రద్ధ తీసుకోవాలని శ్రీయుతులు పింజల వెంకటేశ్వర్లు, యర్రవరపు శేషాద్రి, పల్లపోలు పాంబయ్య, ఆదిమూలం రోశయ్య, విజ్ఞప్తి చేస్తున్నారు. మందులు, పరికరాలు, గ్రామ పంచాయతీ ఇదివరకే సరఫరా చేసిందనీ, పరిసర గ్రామాలనుంచి రైతులు పశువులను తోలుకొచ్చి నిస్పృహతో తిరిగి తోలుకుపోతున్నారని విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

కవి మెరదారుని హక్కులు

ఆంధ్రప్రధాన న్యాయస్థానం తీర్పు

హైదరాబాదు, అక్టోబరు 9: "కవిమేదు" మేల్ వారంలో ఒక భాగం. అందువలన దాంతోపాటు ఇది కూడా వుంటే వుంటుంది లేకపోతే పోతుంది. ముదరాసు జమీందారీ రద్దు చట్టం విభాగం 8 (సి) క్రింద రద్దయిన కవిమేరదారునికి విభాగం 44 క్రింద పరిహారం పొందటానికి అర్హత వుందని" ఆంధ్రప్రదేశ్ ప్రధానన్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, న్యాయమూర్తి కుమరయ్యలతో కూడిన డివిజన్ బెంచి అభిప్రాయపడ్డది.

చిత్తూరు జిల్లాలోని కాళ్ళేటి నగరం రాజా ఎస్టేటుకు చెందిన ఒక కవిమెరదారు శ్రీ చెరుకూరు కృష్ణయ్య పెట్టుకున్న అప్పీలును న్యాయమూర్తులు త్రోసివేశారు.

"కవిమెరదారుని హక్కు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఏర్పడే వంశపారంపర్యహక్కు అని స్థిరపడిపోయింది. కవిమెరదారునికి సరాసరి రైతుల నుండి శిస్తువసూలు చేసే అధికారంలేదు. అయితే నిర్ణీత భూముల నుండి ఎవరు వసూలు చేసినా, వసూళ్ళ నుండి, అనుకున్న మొత్తాన్ని కవిమెరదారునికి చెల్లించవలసిన విధి వుంది. శిస్తును ధాన్యంగా వసూలు చేసినా ఈ మొత్తాన్ని నగదులో చెల్లిస్తూ వుంటారు." అని చెప్పారు.

డివిజన్ చెంచి తిరపున న్యాయమూర్తయ్య నిన్న తీర్పు ఇచ్చారు.

1690లో కాళ్ళేటినగరం రాజా తమకు కాళ్ళేటినగరం జమీలోని అనేక గ్రామాల్లో వుండుకున్న మేల్ వారం హక్కులో కొంత భాగాన్ని తమకనికి దానం చేశారు. అల్లా దానంపొందిన కవినుండి అప్పీలుదారు కృష్ణయ్యకు ఈ హక్కు సంక్రమించింది. మదరాసుప్రభుత్వం జమీందారీ ప్రాంతంలో 1947 సంవత్సరపు శిస్తు తగ్గింపు చట్టంద్వారా శిస్తులను తగ్గించింది. 1948 సంవత్సరపు జమీందారీల రద్దుచట్టంక్రింద కాళ్ళేటినగరం జమీందారు భూములను స్వాధీనం చేసుకుంది.

మదరాసు చట్టాలతో సంబంధం లేకుండా యథాప్రకారం తమ 'మేర' తమకు రావాలనీ, 1947 చట్టక్రింద తగ్గించకుండా వసూలు చేసిన మొత్తంలో పోలీసు సగటు మేర తమకు ఇప్పించాలనీ అప్పీలుదారుని తరపున వాదించారు.

మేర హక్కును గుర్తించనిచోట్ల లోగడ తమకు చెల్లించే పాలేగా భగటు మేరకు 80 రెట్లు కాళ్ళేటినగరం రాజాకు ఇచ్చే పరిహారంనుండి ఇప్పించాలని కోరారు.

పూర్వంవలెనే దామాషానుబట్టి పాండేహక్కు కవిమేర దారునికివుంది. అయితే మదరాసు చట్టాలక్రింద జమీందారునికి ఇచ్చే మొత్తాలనే తగ్గించినప్పుడు కవిమేర దారునికి మామూలు ప్రమాణంలో చెల్లించాలనటం న్యాయం కాదని న్యాయమూర్తులు అన్నారు.

అప్పీలుదారుని తరపున శ్రీ వి. వేదాంతాచారి, ఈ కేసులో ప్రతివాది అయిన కాళ్ళేటినగరం రాజాతరపున శ్రీ అల్లాడి కుప్పుస్వామి, శ్రీ టి. రామచంద్రరావు హాజరయ్యారు.

జీవిత పరమార్థాన్ని తెలుసుకోవాలి

గవర్నరు సాచార్ విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 9: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ నిన్న ప్రతియొక్కరు సమాధానం చెప్పకోవలసిన ప్రశ్నలు మూడు వున్నాయని అన్నారు.

అవి: ఎందుకు వచ్చాం? ఎక్కడి నుండి వచ్చాం? ఎక్కడికి పోతాం? అనేవి.

ఈ ప్రశ్నలకు సమాధానం భారతీయులు ఏనాడో తెలుసుకున్నారు. అయితే వానిని అంతర్గతం చేసుకునే శక్తి సంపాదించాలి. వానిని అర్థంచేసుకుని అవగతం చేసుకోవటమే జీవితానికి పరమావధి. విజ్ఞానాభివృద్ధి ఎంతో జరుగుతున్నా మనం మాత్రం అజ్ఞానాంధకారంలో పడి కొట్టుకుంటున్నాం" అని గవర్నరు అన్నారు.

శ్రీ సాచార్ నిన్న ఆంధ్ర యువతీ మండలివద్ద జ్ఞాన యజ్ఞాన్ని ఉపక్రమించారు. ఈ యజ్ఞం 21 రోజులు జరుగుతుంది. ఉత్తర కాశీవాసి స్వామి చిన్మయానంద ఈ జ్ఞానాన్ని పనిచేస్తారు. కర్నల్ కె. యస్. బాగ్రే గవర్నరుకు స్వాగతం ఇచ్చారు.

రాస్ శతవార్షికోత్సవం

హైదరాబాదు, అక్టోబరు 9:— మలేరియావ్యాధి కారణాన్ని కనిపెట్టిన రాస్ శతవార్షికోత్సవం సందర్భాన భారత వైద్యమండలి, హైదరాబాదు శాఖ అక్టోబరు 18 న మలేరియాగూర్చి ఉపన్యాసం ఏర్పాటు చేసింది. ఈ ఉపన్యాసాలు సంఘ భవనంలో సాయంత్రం 6-30 లకు జరుగుతాయి. మేజరు జనరలు భిటియా అధ్యక్షతను జరిగే ఈ సమావేశంలో ప్రజారోగ్య శాఖ డైరెక్టరు, డాక్టరు సి. ఆర్. నాయుడు మాట్లాడుతారు.

భీమవరంలో వాగన్ల సప్లయి చాలా తక్కువ

ఉప్పుడుబియ్యం చెడిపోయే స్థితి

భీమవరం, అక్టోబరు 8: ధాన్యం, బియ్యం రవాణాచేసేందుకు తగినన్ని సరుకు రవాణా రైలుపెట్టెలను ప్రభుత్వం సప్లయి చెయ్యటంలేదంటున్నారు. దాన్యాన్ని ఉప్పుడు బియ్యం చాలా నిలవవున్నవి. వీటిని వెంటనే ఇతరప్రాంతాలకు రవాణా చెయ్యకపోతే, చెడిపోయేటట్టున్నవని అంటున్నారు.

కేంద్రప్రభుత్వం ఆహార ధాన్యాల విధానాన్ని ప్రకటించి వాలుగు నెలలు కావస్తున్నా, మిల్లు యజమానులు చిక్కులు పరిష్కారం కాలేదు. వారి వద్ద పాతసరుకు ఇంకా చాలా నిలవవున్నది. ఈసరుకును కొంటామనీ, దక్షిణ ఆహారమండలంలోకిరాని ఇతరప్రాంతాలకు వీటిని ఎగుమతిచేసేందుకు అవసరమైన అనుమతులు ఇప్పిస్తామనీ కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ జైన్ అన్నారట. అయితే ఇదివరకే కొంతమంది మిల్లుయజమానులు హైకోర్టులో పెట్టిన "రిట్" దరఖాస్తుల ఉపసంహరణ ఈ ఒప్పందానికి ముఖ్యమరతిని యిస్తారు అంటున్నారట. ఇట్లా అనడం న్యాయంకాదని మిల్లుల యజమానులు చెపుతున్నారు.

ఇది ఇట్లావుండగా త్వరలో కొత్త ధాన్యం మార్కెట్‌లోకి వస్తుంది. ఇప్పుడు తమవద్ద నిలవవున్న ధాన్యమంతా విడుదలై, డబ్బు చేతికివస్తేతప్ప కొత్తసరుకు మిల్లులయజమానులు కొనలేరు.

బహంగి ధాన్యం ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చింది. ఇటు మిల్లుల యజమానులకూ, అటు ఉత్పత్తిదారులకూ నష్టంరాకుండా ఉండాలంటే బహంగి ధాన్యాన్ని వెంటనే బియ్యంగా మార్చడం అవసరం. తరుగుప్రాంతాలకు నిర్బంధంగా సరుకును రవాణా చెయ్యడానికయినా తగినన్ని సరుకు రవాణా రైలుపెట్టెలు సప్లయికావడంలేదు. ఈ సౌకర్యమైనా వెంటనే ఏర్పాటుచేయకపోతే అటు రైతులూ, ఇటు మిల్లుల యజమానులూ చాలా నష్టపడవలసివస్తుందని అంటున్నారు.

మిల్లుల యజమానులూ, రైతులూ, వినియోగదారుల సౌకర్యందృష్ట్యా కరీఫ్ పంట ఋతువులో అనుసరించే ఆహార ధాన్యాల విధానాన్ని ప్రకటించవలసినదిగా ప్రభుత్వానికి మిల్లుల యజమానులు విజ్ఞప్తిచేశారు.

ఒంగోలు పురపాలక సంఘం

ఒంగోలు, అక్టోబరు 8: ఒంగోలు పురపాలక సంఘం ఇదివరకటి కమీషనరు శ్రీ ఎస్. పి. రంగనాయకులు నాయుడు పట్టణం అభివృద్ధికి చేసిన కృషికి ఇటీవల జరిగిన సమావేశంలో పురపాలకులు కృతజ్ఞత తెలియచేశారు. శ్రీ ఎస్. సీతారామయ్య నాయుడు అధ్యక్షతన వహించారు. తీర్మానానికి అనుకూలంగా తొమ్మిదిమందీ, వ్యతిరేకంగా అయిదుగురు సభ్యులూ వోటు చేశారు.

శ్రీయుతులు కె. సుబ్బారావు, ఎన్. సీతారెడ్డి, ఎమ్. వెంకటేశ్వర్లు, కె. లక్ష్మణయ్య, సి. రామకృష్ణయ్యగారలు ఆక్షేపణ తెలియజేశారు. ఈ అంశంపై చాలా వాదోపవాదాలు జరిగినవి.

ఒంగోలు పశువైద్యశాలలో కృత్రిమ జీవోత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు రు 700 మంజూరు చేయవలసినదిగా పశుసంపదశాఖ డైరెక్టరు పంపిన ప్రతిపాదనను పురపాలక సంఘం తోసివేసింది.

గ్రాండ్ ట్రంక్ రోడ్డునుంచి కళాశాల కొత్తభవనాల వద్దకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా 60 అడుగుల మేరలో పెళ్ళూరు కొండ, ఒంగోలుకొండ, మామిడిపాలెం కొండలనుంచి రాళ్ళు కొట్టేందుకు అనుమతులు ఇవ్వవద్దని తవాసిల్దారుకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్‌కు జిల్లాలోని పురపాలక సంఘాలనుంచి ఒక సభ్యుణ్ణీ, జిల్లాబోర్డులనుంచి మరొక సభ్యుణ్ణి తీసుకోడానికి వీలుగా విశ్వవిద్యాలయం చట్టాన్ని సవరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

తెనాలి కళాశాల విద్యార్థుల సమ్మె

తెనాలి, అక్టోబరు 8: వి. ఎస్. ఆర్. కళాశాల పాలకవర్గం ప్రిన్సిపాల్ వర్సిటీ తరగతి విద్యార్థులు చెల్లించవలసిన జీతాలు విపరీతంగా పెంచినందుకు అసమ్మతినూచిస్తూ తాలూకా కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులు ఒక ప్రకటన చేశారు.

ఈ తరగతి విద్యార్థుల వద్దనుంచి ఇంత ఎక్కువ జీతాలు మరి యేయితర కళాశాలలోను వసూలు చేయటంలేదనీ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఈలా వసూలు చేయటం న్యాయ సమ్మతం కాదనీ ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కళాశాల పాలకవర్గం జీతాలు తగ్గించనందుకు నిరసనగా విద్యార్థులు గత నెల 26 వ తేదీనుంచి కొనసాగిస్తున్న సమ్మెను శ్రీ ఆంజనేయులు సమర్థించారు. విద్యార్థుల కోరికను మన్నించి ఇప్పటికైనా పాలకవర్గం జీతాలు తగించి కళాశాల ప్రతిష్టను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుమ్మాలదొడ్డిలో గ్రామనాయక శిబిరం

కోరుకొండ, అక్టోబరు 7: కోరుకొండ సమాజాభివృద్ధి కేంద్రం యాజమాన్యాన గుమ్మాలదొడ్డి గ్రామంలో 5, 6 తేదీలలో ప్రత్యేక గ్రామనాయక శిక్షణ శిబిరం నిర్వహించారు.

శిబిరంలో నరసాపురం, కమలపూరు మొదలైన గ్రామాలకు చెందిన 48 మందికి అధునాతన వ్యవసాయ పద్ధతులలో శిక్షణ గరిపారు. పుష్టికరమైన ఆహారం, పశుసంపద, గ్రామ పారిశుధ్యం, మరికొన్ని ఇతర విషయాలను బోధించారు.

శ్రీయుతులు డి. రామయ్య, వి. ఎస్. శ్రీనివాసమూర్తి, కుమారి జి. శారీమ కుమారి శిబిరాన్ని నిర్వహించారు. శ్రీయుతులు కె. అప్పారావు, డి. వి. సుబ్బారావు, సి. శేషగిరిరావు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామసేవిక శ్రీమతి ఎ. కె. శాంతిమ్మ "పాగలేని పొయ్యి" ఎల్లా పనిచేస్తుందో చూపారు. 6 వ తేదీన జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ ఎ. గంగరాజు, సమాచార శాఖోద్యోగి శ్రీ ఆర్. విజయవర్మ శిబిరాన్ని సందర్శించారు. శ్రీ గంగరాజు పొదుపు ఉద్యమం, మహిళా సంక్షేమం, సమాజాభివృద్ధి కార్యక్రమాలు మొదలైనవాటినిగూర్చి ప్రసంగించారు.

శ్రీయుతులు ఎస్. సూర్యరావ్, పి. సుబ్బారావు, బి. తాతబ్బాయి, కె. గంగరాజు, సుందరం ప్రభృతులు శిబిర వాసులకు కావలసిన వసతులు కలిగించారు.

దొంగ ధృవపత్రాలతో ఉద్యోగ సముపార్జన నేరం

సెపన్సు విచారించాలని తీర్పు

ఏలూరు, అక్టోబరు 7: ఉద్యోగాల కోసం ప్రయత్నించే వారికు ఫోర్జరీ ధృవపత్రాలవంటివి ఇవ్వడానికి సహాయపడే అనేకరకాల ఫోర్జరీ కాగితాలూ, దొంగ రబ్బరుస్టాంపులూ, ఫోర్జరీ సంతకాల స్టాంపులవంటి వస్తువులను తివవద్ద ఉంచుకున్నాడనీ, వాటిని వినియోగించాలనే ఉద్దేశంతో ఉన్నాడనీ, ముద్దా నరహరిరెడ్డిపై భారతి శిక్షాస్మృతి 478, 474, 466, 468, 471, 417 నిబంధనలప్రకారం ఆరోపించిన నేరాన్ని సెపన్సుజడి విచారించాలని ఏలూరు ప్రథమశ్రేణి న్యాయస్థాన మేజిస్ట్రేట్ నిన్న ఉత్తరువులు ఇచ్చారు.

నరహరిరెడ్డి ఇదివరకు విశాఖపట్టణంలోని జిల్లా మెకానికల్ ఇంజనీరు కార్యాలయంలో గుమాస్తాగా పని చేస్తూండేవాడట. అతని ఇంటిని గత అక్టోబరు 2న ఫిల్లీ ప్రత్యేక పోలీసులు సోదాచేయగా ఫోర్జరీ ధృవపత్రాల అధికారుల కార్యాలయ చిరునామాల రబ్బరుస్టాంపులూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్సు విభాగం ధృవపత్రాలు 21, విశాఖపట్టణంలోని ఎ. వి. ఎన్. కళాశాల యోగ్యతా ధృవపత్రాల 200 ఫారములూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ ధృవపత్రాల ఫారములూ, విజయనగరం మహారాజా కళాశాల (బదిలీ) ధృవపత్రాలూ, ప్రభుత్వ పరీక్షా మండలి శాఖ పరీక్షల ఖాళీ ధృవపత్రాలూ, దానూ టేలీగ్రాఫ్ వంటి వాటిని తయారుచెయ్యడానికి ఉపయోగపడే పరికరాలూ కాగితాలూ చాలా దొరికినవట.

జమ్షెడ్ పూరునుంచి మదరాసు వరకూగల వివిధ జిల్లాలలోని 30 ఉన్నత పాఠశాలల్లో ఉపయోగించే అధికార చిరునామాల రబ్బరు స్టాంపులూ, ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖాధికారులూ ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారుల సమానా సంతకాల రబ్బరు స్టాంపులూ ఇతర శిక్షణా ధృవపత్రాల ఖాళీ ఫారములూ ఆంధ్ర విశ్వ విద్యాలయం తాత్కాలిక ధృవపత్రాలు (రిజిస్ట్రారు శ్రీ కె. గోపాలస్వామి సంతకంతోసహా) ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్మీడియేట్ పరీక్షల మార్కుల ఫారాలూ ముదరాసు ప్రభుత్వ పరీక్షలశాఖ ధృవపత్రాలూ ఆంధ్ర విశ్వ విద్యాలయం సైన్సు ఇంటర్మీడియేట్ యోగ్యతా పత్రాలూ జమ్షెడ్ పూరుతాత సంస్థ ఉద్యోగానుభవపత్రాలూ సి.డి.ఎమ్. ఉన్నతి పాఠశాల బదిలీ ధృవపత్రాల పుస్తకాలవంటివన్నీ చాలా దొరికినవట. ఇవన్నీ ఖాళీఫారములు. ఫోర్జరీగా తయారయిన వని నేరారోపణల ఆరోపణ నిజమైనదిగా వీటన్నింటినీ తలమణీ చేసే ఉద్దేశంతో తివద్ద ముద్దాయి వీటిని అట్టిపెట్టుకున్నాడని కూడా ఆరోపించారు. ఈ కాగితాలను ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. గోపాలస్వామికి చూపించగా తమ సంతకాలూ, విశ్వవిద్యాలయం అధ్యక్షుని సంతకాలూ, ఫోర్జరీ

గంటల పంచాంగం

హేమలంబ సం॥ఆశ్వయుజ బ॥ తృతీయ 1957 సం॥ అక్టోబరు 12 శనివారం శ॥ తృతీయ 8-0 కృత్తిక 24-44 సూర్యో 11-59 ల 16-41 కు.

బ॥ చతుర్థి అక్టోబరు 13 ఆదివారం ఆ॥ చతుర్థి 8-46 రోహిణి రా 1-46 సూర్యో 17-25 ల 19 5 కు.

ఆంధ్రపత్రిక

ఒక లేయకి యొనరించిన
పరవర యుత్రియము తన మనంబున కగు దా
నొంబుల పని పేయకునికి
పరాయణము పరమదర్శనపథముల కెల్లన్
(మహాభారతము)

హేమలంబసం॥ఆశ్వయుజ బ॥ తృతీయ
శనివారం

ఆర్థికమంత్రి ప్రయత్నాలు

అమెరికాలో ఆర్థిక పారిశ్రామిక, వాణిజ్య ప్రముఖులతో సంప్రతింపులు ముగించుకొని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి లండన్‌కు బయల్దేరారు. అయిదారు రోజులు లండన్‌లో వుండి బ్రిటిష్ వర్తక ప్రముఖులతోను, పారిశ్రామిక వేత్తలతోనూ భారతదేశావసరాలను గురించి మాట్లాడతారు. భారతదేశం అమెరికానుంచి గాని, బ్రిటన్‌నుంచిగాని ఉచిత ఆర్థిక సహాయాన్ని కోరడంలేదు. ద్వితీయ ప్రణాళిక కార్యక్రమాలను పూర్తిగా అమలు జరపడానికి కావలసిన విదేశీ ద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వమనే అమెరికాను, బ్రిటన్‌ను కూడా భారతదేశం కోరుతున్నది. ఈ రెండు దేశాలు అప్పు ఇవ్వడానికి అంగీకరించినా, తిరిగి తీర్చగల మేరకే భారతదేశం ఈ దేశాల్లో అప్పుచేస్తుంది. భారతదేశంలో పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి బ్రిటన్, అమెరికాల పెట్టుబడిదారులు, పెట్టుబడి పెట్టవచ్చును. వీరి పెట్టుబడికి గాని, పెట్టుబడిపైనవచ్చే లాభాలకు గాని 'రక్షణ' వుండదని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి పరిశ్రమలను జాతీయం చేసే ఆలోచనకూడా విరమించుకున్నట్లు, ప్రభుత్వానికి లభించే ద్రవ్యాన్ని క్రొత్త పరిశ్రమల స్థాపనకే వినియోగించడం జరుగుతుందనికూడా ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

భారతదేశావసరాలను, అమెరికా చేయగలసహాయాన్ని గురించి సమగ్రంగా విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేకసంఘం కూడా ఏర్పాటైంది. అమెరికా శాసనసభలు ఇదివరకు ఆమోదించిన విదేశీసహాయ కార్యక్రమం అనుసరించిగాక ప్రత్యేకంగా అమెరికానుంచి యీ సహాయం లభింపవలసి వున్నది. భారతదేశం ప్రపంచ వ్యవహారాల్లో పశ్చిమ రాజ్యాలకు అంత విహితంకాని విధానాలను అనుసరించడంవల్ల, భారత పారిశ్రామిక అభివృద్ధికి సహాయం చేయడానికి అమెరికా అధికారవర్గాలు, అనధికార ప్రముఖులు అంత సుముఖంగా లేరు. భారతదేశం అభ్యర్థనను పరిశీలనకూడా లేకుండా తిరస్కరించడానికి అమెరికా అధికారులు సిద్ధంగా లేరు. భారతదేశ అభివృద్ధికి సహాయపడాలనే అమెరికా అభిలషిస్తున్నది.

భారతదేశ ఆర్థిక, రాజకీయ విధానాలను శ్రీ కృష్ణమాచారి అధ్యక్షుడు ఐసెన్‌హోవరు మొదలు అందరితోనూ చర్చించారు. ఈ విధానాల ఆంతర్యాన్ని శ్రీ కృష్ణమాచారి వివరించారు. భారతదేశం అభివృద్ధి భారతదేశానికేగాక, ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామిక రాజ్యాలకు కూడా ఎంత ముఖ్యమో ఆర్థికమంత్రి వికదం చేశారు. ప్రజాస్వామిక పద్ధతులలో ఆర్థికాభివృద్ధిని సాధించి, తద్వారా ప్రజల జీవన ప్రమాణాన్ని వృద్ధిపరచడానికి అమెరికా తరువాత అంత పెద్దఎత్తున ఇంతవరకూ ప్రయత్నాలు జరుగలేదని, ఇప్పుడు భారతదేశంలో జరుగుతూవున్న ప్రయత్నాలు ఫలించకపోతే ఆసియా ప్రజలకు, ఆర్థికంగా, పారిశ్రామికంగా వెనుకబడివున్న దేశాల ప్రజలకు ప్రజాస్వామికంలో విశ్వాసం తగ్గవచ్చును. ఈ విషయాలనే ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి అమెరికా అధికారులకు వివరించారు.

బ్రిటన్, అమెరికాల్లోని పారిశ్రామిక వేత్తలు శ్రీ కృష్ణమాచారి వాగ్దానాలను, హామీలను విశ్వసించి భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము. ద్వితీయ ప్రణాళికకు విదేశీసహాయం లభ్యం కాని పక్షంలో పరిస్థితులు పూర్తిగా విషమింపవచ్చును. ప్రజలు ఇప్పటికంటే ఎక్కువ త్యాగాలను చేయవలసి కూడా వస్తుంది.

నైరుతి ఆఫ్రికాపై మధ్యవర్తిత్వం

బ్రిటన్ అమెరికాల సమ్మతి

న్యూయార్కు, అక్టోబరు 10: నైరుతి ఆఫ్రికా సమస్యను పరిష్కరించేందుకు దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో మధ్యవర్తిత్వం నెరపడానికి ఒక సంఘాన్ని నియమిస్తే, ఆ సంఘంలో సభ్యులుగా వుండడానికి తాము సిద్ధంగావున్నామని బ్రిటన్ అమెరికాలు ఇవాళ ప్రకటించాయి.

అయితే అందుకు రెండు షరతులు పెటాయి: (1) దక్షిణాఫ్రికా ప్రభుత్వం యీ మధ్యవర్తిత్వ సంఘంతో రాయబారాలకు సిద్ధంగా వుండాలి. (2) తాయ్‌లాండ్ తీర్మానాన్ని, ఉన్నదిఉన్నట్టుగా ఆమోదించాలి. ఈ రెండు జరిగితే మధ్యవర్తిసంఘంలో సభ్యులుగా చేరతామని బ్రిటన్ అమెరికాలు చెప్పాయి.

తాయ్‌లాండ్ తీర్మానాన్ని మొన్న బుధవారంనాడు సమితి ధర్మకర్తృత్వ సంఘ అధ్యక్షుడే (తాయ్ ప్రతినిధి) ప్రతిపాదించారు. బ్రిటన్ అమెరికాలు సమితి సర్వసభ్యసమావేశం ఎన్నుకునే మరొక రాజ్యమూ మధ్యవర్తిసంఘంలో సభ్యులుగా వుండాలని ఆతీర్మానంలో వుంది.

నైరుతిఆఫ్రికాకు అంతర్జాతీయప్రతిపత్తి వుండేలాగున, పరిష్కారమార్గం వెతికడానికి, దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో ఈసంఘం రాయబారాలు జరపాలని కూడా తీర్మానంలో వుంది. ఈ భాగం చాలా సభ్యత్వరాజ్యాలకు అంగీకారయోగ్యంగాలేదు. ఐక్యరాజ్య సమితి ప్రణాళిక ననుసరించి, నైరుతి ఆఫ్రికా సమస్యపై సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానాలనుబట్టి, నైరుతి ఆఫ్రికాసమస్య పరిష్కారానికి, మధ్యవర్తిసంఘం ప్రయత్నించాలి" అన్నమాదిరిగా తీర్మానం సవరించాలని భారతదేశం సూచించింది.

ఉరుగ్వేకూడా సమితి ప్రణాళిక సూత్రాలనుబట్టి పరిష్కారానికి ప్రయత్నించాలి అనేవిధంగా తీర్మానం సవరించాలని కోరింది.

సమితి సర్వసభ్య సమావేశం యిదివరలో ఆమోదించిన తీర్మానాలలో, దక్షిణాఫ్రికా ప్రభుత్వం, నైరుతి ఆఫ్రికాను, అంతర్జాతీయ ధర్మకర్తృత్వం క్రింద ఉంచాలని, అక్కడ స్థితిగతులు, దక్షిణాఫ్రికా ప్రభుత్వపాలనలో జరిగిన అభివృద్ధిగురించి నివేదికలు సమితి సమర్పించాలని కోరడమైంది. కాని సమితికి ఇలా అడిగేహక్కు లేదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరించింది.

నైరుతి ఆఫ్రికా సమస్య పరిష్కార ప్రయత్నంలో, సమితిప్రణాళిక ప్రసక్తి లెస్తే దక్షిణాఫ్రికా సహకారం లభించే అవకాశం యేదైనా ఉంటే అది కాస్తా జారిపోతుందని బ్రిటన్ అమెరికాల భావం.

ఎముకవ్యాధి చికిత్సా విభాగం

హైదరాబాదు, అక్టోబరు 10: పురాణి ఆసుపత్రిలోని ఎముకవ్యాధుల చికిత్సా విభాగాన్ని హైదరాబాదు ఉస్మానియా జనరలు ఆసుపత్రికి శాశ్వతంగా మారారు.

కాశ్మీర్ కుట్రలో నూన్ ప్రభృతుల పాత్ర

'పర్వానా' కథనం: విచారణ ప్రారంభం

శ్రీనగర్, అక్టోబరు 10: శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్, పాకిస్తాన్ గూఢచారిశాఖ ఉద్యోగులు, కాశ్మీర్ రాజకీయ మహాసభ నాయకులు, జనవాక్యపక్ష నాయకులు—వీరందరికీ, కాశ్మీర్‌లో సాగిన బాంబు ప్రేలుడు ఉద్యమంతో సంబంధం వున్నట్లు అబ్దుల్ అజీజ్ పర్వానా (ఈ నేరంలో పోలీసు సాక్షిగా మారాడు) నేడు వెల్లడిచేశారు.

నేడు కాశ్మీర్‌లో బాంబు ప్రేలుళ్లను గురించిన కేసు కాశ్మీర్ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక న్యాయాధిపుడు శ్రీ టి. ఎన్. పట్టూ ముందువిచారణకు వచ్చింది. ఇందులో అభియోగులు మొత్తం 9 మందిదాకా వున్నారు. శత్రువులకుతోడ్పడి, జమ్మూ, కాశ్మీర్‌లో మనుష్యుల ప్రాణాలకు, ఆస్తులకు నష్టంకల్గించేవిధంగా, బాంబు ప్రేలుళ్ళ ఉద్యమానికి సహాయులై పని చేసినందుకుగానూ, వీరిని, ప్రభుత్వం విచారణకు పెటింది. శ్రీనగర్ కేంద్రకారాగారంలో ఈవిచారణ సాగుతోంది.

ఇందులో అప్రూవరుగా తిరిగిన పర్వానా, కాశ్మీర్ కార్మికసంఘం కేంద్రకార్యాలయం కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఆయన నేడు న్యాయమూర్తికి ఈ విద్రోహం ఉదంతాన్ని ఇట్లా తెలియజేశాడు: "నేను మూడు సార్లు ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం వెళ్లాను. పాకిస్తాన్ అధికారులతోను, ఆక్రమిత ప్రాంతం అధికారులతోను మాట్లాడాను. శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్‌ను గూడా కలుసుకున్నాను. ఆయన నన్ను "శభాష్ బాష్ అని గూడా మెచ్చుకున్నారు." నీవు ఇట్లా చేస్తూవుండు. నీకు ఎంతచెయ్యాలో అంతా చేస్తాము అని గూడా శ్రీ నూన్ నాతో అన్నారు."

పర్వానా చక్కపల్చగా వున్నాడు. చిన్నవాడిలాగా వున్నాడు. కోర్టువారికి ఈఉదంతాన్ని తెలియజేస్తున్నప్పుడు, మంచినీళ్లు త్రాగుతూ మాట్లాడాడు. "కాశ్మీర్‌లో జరగవలసిన విద్రోహకార్యాలనుగూర్చి పాకిస్తాన్‌లో జరిగిన ఆలోచనల్లోగూడా నేను పాల్గొన్నాను. కాశ్మీర్‌లో జాతీయ మహాసభలో విరోధాలు తీసుకురావాలని, మతికలహాలను రెచ్చగొట్టాలని ముందుఆలోచనలు జరిగాయి. ఇవిసాగిరాకపోతే, కాశ్మీర్ వచ్చి పాకిస్తాన్‌లో చేరిపోయేటట్లు, విద్రోహపు పనులు, బాంబులప్రేలుళ్లు, సాగించాలనికూడా ఆలోచనలు జరిగాయి. ఇటువంటి ఆలోచనలు చెయ్యడానికి చాలాచోట్ల సమావేశాలు జరిగాయి గాని, నేను, రావల్ పిండిలోను, అబ్బోటాబాద్‌లోను జరిగిన ఆలోచనలలోను మాత్రం పాల్గొన్నాను." అని పర్వానా కోర్టువారికి తెలియజేశాడు.

రావల్‌పిండి ఆలోచనలు

రావల్ పిండి ఆలోచనలకు శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్, సర్దార్ అబ్దుర్రహమాన్ ఆఫండి (ఈయన ఒకఆప్షన్ రాయమారుడు, దేశంనుంచి వెళ్ళగొట్టగా, చాలాకాలం కాశ్మీర్‌లో వుండి, పాకిస్తాన్ దురాక్రమణ అనంతరం శ్రీనగర్ నుంచి పారిపోయాడు), శ్రీ ఎం. ఎ అజీజ్ (ఆక్రమిత కాశ్మీర్‌లో ఒకప్పుడు విద్యామంత్రి) కల్నల్ రహంతుల్లాఖాన్, శ్రీ ఖాన్ మొహమ్మద్ (రావల్ పిండి పోలీసు అధికారి), ఇంకా ఎంతోమంది గూఢచారులు వచ్చారనీ, ఈ రావల్ పిండిలోనే పాకిస్తాన్‌గూఢచారి అధికారి శ్రీ సజావల్ ఖాన్‌తన్ను, శ్రీ నూన్‌కు పరిచయం చేశాడని, ఈ సజావల్ ఖాన్ కార్యాలయం యుద్ధవిరమణ సరిహద్దుకు ఒక మైలుదూరంలో మోరీమైదాన్ అనే చోటవున్నదని గూడా పర్వానా తెలియజేశారు.

నూన్‌దర్శనం

పర్వానా పాకిస్తాన్ గూఢచారిగా 2 సంవత్సరాల పాటు పనిచేశాడు. ఈ రెండు సంవత్సరాల పాటు కాశ్మీర్‌లో పాకిస్తాన్ పాల్గొనిన గూఢచారి కార్యాలన్నీ, కుట్రలన్నీ, ఇతని ఆధీనంగానే నడిచాయి. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌వారు, చాలా సాక్ష్యాన్ని కోర్టువారి ముందుంచారు. ఇందులో సజావల్ ఖాన్, పర్వానాకు వ్రాసిన ఉత్తరాలు, కొన్ని ఛాయాచిత్రాలు (వీటిలో సజావల్ ఖాన్ ఫోటోగూడా ఒకటివుంది), వున్నాయి. ఈ ఉత్తరాలను కాశ్మీర్ పోలీసులు, బాంబులు ప్రేలుళ్లు అనంతరం, జరిపిన పరిశోధనలో పట్టుకున్నారు. వీటివల్ల, మొహిద్దీన్ జర్గార్ అనేవాడికి గూడా ఈ విద్రోహంతో సంబంధం వున్నట్లు తేలింది. ఈ జర్గార్ షేక్ అబ్దుల్లా పెట్టిన, కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంటు తాత్కాలిక కార్యదర్శియే.

జర్గార్, బేగంకారాలు

పర్వానాతనవాఙ్మూలంలో, తాను 1956 లో జర్గార్‌కు, బేగంకారాకు (మొహమ్మద్ కారాభార్య. ఈయన కాశ్మీర్ రాజకీయ మహాసభను స్థాపించినవాడు), రెండుసార్లు పాకిస్తానికు, ఆక్రమిత కాశ్మీర్ భూభాగానికి వెళి వచ్చి, 10 వేలరూపాయల రాలు ఇచ్చాడు. అందులో ఒకటి జర్గార్‌కు; రెండోది మొహిద్దీన్ కారాకు. కారా, కాశ్మీర్‌లో, నిర్బంధంలో వున్నాడు. అందువల్ల. దాన్ని, అతని భార్య, బేగంకారాకు ఇవ్వవలసిందన్నారు. ఇవి ఇచ్చి, తాను, నాకు "రాజకీయ సాహిత్యం, వార్తలు, అవ్వి" అందజేస్తూ వుంటానని, వాటిని నేను ప్లెబిసైటు ఫ్రంటు నాయకులకు రాజకీయ మహాసభ నాయకులు అందజేస్తూ వుండాలని, సజావల్ ఖాన్ ఆదేశించాడు. ఆ తర్వాత నేను ఊరివద్ద యుద్ధవిరమణ సరిహద్దు దాటి కాశ్మీర్‌లో ప్రవేశించాను.

శ్రీనగర్ వచ్చినతర్వాత

శ్రీనగర్‌కు వచ్చాను. వచ్చి, జర్గార్‌కు ఇవ్వవలసిన ఉత్తరాన్ని జర్గార్‌కు ఇచ్చాను. నేను బేగంకారాను ఎరగను అందువల్ల అబ్దుల్ అజీజ్‌ను కలుసుకున్నాను. ఇతను రాజకీయ మహాసభ కార్యకర్త. నన్ను అజీజ్, బేగంకారాదగ్గరకు తీసుకుపోయాడు. అట్లా ఆ రెండో ఉత్తరాన్ని బేగంకారాకు ఇచ్చేసాను. వార్తలు అవ్వి చేరవెయ్యడంలో నాకు సహాయం చేస్తానని అప్పుడు బేగంకారాతాతో అంది. రాజకీయ సాహిత్యాన్ని, పత్రికలలో చింపిచవార్తలను, పాకిస్తాన్‌కు చేరవేయ

తెలంగాణా జిల్లాల్లో రైతులకూ కౌలుదార్లకూ రక్షణ

ఖమ్మంజిల్లా కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, అక్టోబరు 9: ఖమ్మంజిల్లాలో అమలు జరిపిన భూమి సంస్కరణల శాసనాన్ని కట్టుదిట్టంగా తెలంగాణా జిల్లా లన్నింటిలోనూ అమలుజరిపి రైతులకూ, కౌలుదార్లకూ, భూములు లేని పేదలకూ తగిన రక్షణ సౌకర్యాలను కలిపించవలసినదిగా ప్రభుత్వానికి ఖమ్మంజిల్లా కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

సమావేశానికి శ్రీ కొలిపాక వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. తాలూకా కాంగ్రెసు సంఘాల కార్యదర్శులూ, ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలూ ప్రత్యేక కాహ్వానంపై సమావేశానికి వచ్చారు.

జిల్లా కాంగ్రెసుకు ఇతోధికంగా డబ్బు సమకూర్చవలసినదిగా జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాయ్ హీరాలాల్ యోరియా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపడంలో కాంగ్రెసు కార్యకర్తల సహకారాన్ని వివరించారు. సభ్యులను చేర్పించటంవంటి వ్యవహారాలలో లోగడ పొరబాటు జరిగినవని వివరించి-వాటన్నింటినీ ప్రస్తుత కార్యవర్గం అదుపులోకి తెచ్చిందన్నారు.

శ్రీయుతులు ఎస్. నారాయణరెడ్డి, వెంకటరావు, సిద్దారెడ్డి మొదలైనవారు కూడా ప్రసంగించారు.

ఖమ్మంజిల్లాలో అమలు జరిపిన భూమి సంస్కరణలను తెలంగాణా జిల్లాలన్నింటిలోనూ అమలుజరిపి రైతులకూ, భూములులేని పేదలకూ రక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

తక్కావీరుణాల వసూలును జనవరి దాకా వాయిదావేసి, ఆ తరువాతి సంవత్సరానికోక వాయిదా చొప్పున వసూలు చేయించవలసినదిగా ప్రభుత్వానికి సూచించారు.

జిల్లా కార్యాలయాలలో పనులు త్వరగా జరిగేఏర్పాటు చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఇతోధిక శ్రద్ధవహించి, ద్వితీయప్రణాళిక ప్రచారంలో విరివిగా సహాయ పడవలసినదిగా కాంగ్రెసు కార్యకర్తలను కోరారు. పేదలకు ఆహారధాన్యాలను భద్రపరచి చేయించడానికి చవక దుకాణాలనూ, సహకార క్రయవిక్రయ శాలలనూ ఏర్పాటు చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

కొత్తగూడెం పట్టణానికి కొత్త కాంగ్రెసు కార్యవర్గం ఎన్నికైనా, వ్యవహారాలను వారికి ఒప్పచెప్పకుండా పంస్థ వ్యవహారాలను తికమక చేస్తున్నందుకు పాత అధ్యక్షుడుమీదా, తదితరుల మీదా క్రమశిక్షణచర్య తీసుకోవలసినదిగా ప్రదేశ్ కాంగ్రెసుకు సిఫార్సు చేశారు.

త్వరలో జిల్లా రాజకీయమహాసభను నిరపాలనీ, ముఖ్యమంత్రినీ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులనూ తదితరులనూ ఆహ్వానించాలనీ నిర్ణయించారు.

టర్కీ సైన్యాల సమీకరణ

సిరియా ఆక్షేపణ

డమాస్కస్, అక్టోబరు 10: ఉత్తర సిరియా సరిహద్దుకు సమీపంగా "నిరాయుధీకరణ" సాయుధబలం ప్రదర్శిస్తూ సిరియాకు కోపం తెప్పించే చర్యలు జరుపుతూ ఉన్నందుకు" సిరియా ప్రభుత్వం టర్కీకి ఆక్షేపణ తెలియపరచినదని నేడు ఇక్కడ అధికారరీత్యా ప్రకటించడమైనది.

ఈ సందర్భంలో టర్కీకి పంపిన సందేశంలో సిరియా ఇలా తెలియపరచినది: "సిరియా సరిహద్దుకు సమీపంగా ఇదివరకు ఎన్నడూ లేనంత ఎక్కువగా టర్కీ తన సైన్యాలు సమీకరించి ఉంచడాన్ని సిరియా గమనించినది."

"టర్కీ విమానాలు చాలా పర్యాయాలు సరిహద్దు ఉల్లంఘించి సిరియాలో ప్రవేశించినవి. సిరియాపై దురాక్రమణకు పూనుకొనే తలంపులేదని టర్కీ హామీ యిచ్చినందుకు సిరియా హర్షిస్తున్నది. కాని ఆ హామీలతోపాటు సిరియాలో విద్రోహచర్యలు జరుగుతున్నట్లు, యుద్ధపరికరాలు నిలువచేస్తున్నట్లు ఆరోపిస్తూ టర్కీ ప్రకటనలు చేస్తూన్నది. ఇది సిరియా అంతరంగిక వ్యవహారాలలో జోక్యంగా సిరియా పరిగణిస్తున్నది."

సిరియాసరిహద్దువద్ద బోజకాకు సమీపంగా మేకలమందను దొంగతనంగా తోలుకొనిపోయేనిమిత్తం టర్కీ కస్టీ సైన్యదళం నేటి ఉదయం సరిహద్దు అతిక్రమించి సిరియాలో ప్రవేశించినదని ప్రభుత్వం మరొక ప్రకటన చేసినది.

సిరియా కస్టీ సైన్యదళంతో కొలది సేపు పోరాటం జరిగిన తరువాత టర్కీ సైనికులు తిరిగి సరిహద్దు దాటి వెళ్ళిపోయారనికూడా ఆ ప్రకటనలో ఉన్నది.

అమెరికా వార్తాహరునికి అనుమతి

అమెరికా ప్రభుత్వ వార్తాహరుడు శ్రీ జేమ్స్ ఎ. పరియోస్ బెయిరూట్ నుంచి డమాస్కస్ రావడానికి సిరియా ప్రభుత్వం ఈరోజున అనుమతి ఇచ్చినది. శ్రీ పరియోస్ క్రిందటి పోమవారం సిరియాలో ప్రవేశించడానికి ప్రయత్నించగా ప్రభుత్వ అధికారులు సరిహద్దువద్ద ఆయనను నిరోధించి, ఆయన ప్రయాణానుమతి పత్రం రద్దుచేశారు. తరువాత ఇక్కడి అమెరికా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ రాబర్ట్ స్ట్రాక్ సిరియా విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాలాఎల్‌తరాజీని కలుసుకొని ఈ విషయమై చర్చించారు. అనంతరం శ్రీ పరియోస్ సిరియాకు రావడానికి సిరియాప్రభుత్వం అనుమతించినది. ఆయన ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయానికి లేఖలు అందజేసి బెయిరూట్‌కు తిరిగి వెళ్ళుతారని తెలుస్తున్నది.

లెబనాన్ రాజధానికి సావూద్‌రాజు రాక

బెయిరూట్ (లెబనాన్), అక్టోబరు 10: సౌదీ అరేబియారాజు సావూద్ నేడు ఇక్కడికి వచ్చారు. సావూద్ రాజు లెబనాన్‌లో అయిదురోజులు గడుపుతారు.

విమానాశ్రయంలో లెబనాన్ అధ్యక్షుడు శ్రీ కామిల్లీ ఛామూన్, మంత్రులు, విదేశాల రాయబారులు సావూద్ రాజుకు స్వాగతం ఇచ్చారు.

సావూద్ రాజు పశ్చిమాసియా పరిస్థితి గురించి ముఖ్యంగా అరబ్ రాజ్యాల మధ్య సంబంధాలు అభివృద్ధి పరచడం గురించి లెబనాన్ నాయకులతో చర్చలు జరుపుతారు.

కాశ్మీర్ చర్చలో బ్రిటన్‌కు శ్రద్ధలేదు

అమెరికాచే చీలికలు కల్గించే ఎత్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 10: కాశ్మీర్ అంశంపై భద్రతా మండలిలో శ్రీ కృష్ణమీనన్ సమాధానం యివ్వకముందే బ్రిటిష్ ప్రతినిధులు, పాకిస్తానీకు అనుకూలంగా తీర్మానం ముసాయిదాను తయారుచేస్తున్నారంటూ న్యూయార్కు నుంచి వెలువడ్డ వార్తలు సరికావనీ, యీ చర్చలో బ్రిటిష్ అంతఃశ్రద్ధా భక్తులు చూపటం లేదనీ యిక్కడి బ్రిటిష్‌వర్గాలు పేర్కొన్నారు.

బ్రిటిష్ భారతదేశాల మధ్య చీలికలు తెచ్చే ఉద్దేశ్యంతో న్యూయార్కు పత్రికలు ఆ విధంగా వ్రాశాయని చెప్తూ, వీరీ వార్తలను పూర్తిగా ఖండించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎం. ఎస్. సి. ఫలితాలు

వాల్తేరు, అక్టోబరు 10: ఆంధ్రవిశ్వవిద్యాలయం అధ్వర్యాన ఈసంవత్సరం (1957) ఏప్రిల్ మాసంలో జరిగిన ఎం ఎస్. సి. డిగ్రీ (అప్లయిడ్ ఫిజిక్స్ ఫైనల్) పరీక్షలో దిగువ నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

ప్రథమశ్రేణి: 764 765 766 767 768 771 773 774 776 777.

ద్వితీయశ్రేణి: 769 770 772.

CUFF LINKS
by 'BIERI'
Eloxed gold colour, guaranteed untarnishable, superbly finished, in various designs.
BIERI PRIVATE LTD.,
Cecil Court, Lansdowne Road, Bombay 1.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం

వెంటనే ఒప్పందం చేసుకోవాలని రష్యా సూచన

న్యూయార్కు, అక్టో 10: అణ్వస్త్ర పరీక్షలను, ఉపయోగాన్ని చాల సంవత్సరాలపాటు నిషేధించే నిమిత్తం వెంటనే ఒప్పందం జరుపుకోవాలని సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో ఈ రోజున ప్రతిపాదించారు.

రష్యా ఉపగ్రహం విడిచిపెట్టడం గురించి ప్రస్తావిస్తూ "ముఖ్యంగా ప్రస్తుత సమయంలో ఆలక్ష్యం ఎంత ప్రధానమైనదో చెప్పడానికి ఇంకన్న వేరే ఏమి ఆధారం కావాలని శ్రీ గ్రోమికో ప్రశ్నించారు.

సమితి రాజకీయ సంఘంలో నిరాయుధీకరణంపై చర్చలో పాల్గొంటూ పశ్చిమరాజ్యాలు అవలంబించిన వైఖరి మూలంగా నిరాయుధీకరణం "అసంభవమైన" దని సోవియెట్ విదేశాంగ మంత్రి చెప్పారు. పశ్చిమరాజ్యాల ప్రతిపాదనలు ఒప్పందం కుదుర్చుకొనడానికి ఏ విధంగాను ప్రాతిపదికగా ఉపకరించ"వని ఆయన అన్నారు.

శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన వైమానిక పర్యవేక్షణ పథకం అంతర్జాతీయ పర్యవేక్షణకు తగిన సాధనంగా ఉపయోగపడదని శ్రీ గ్రోమికో ప్రకటించారు ఆపథకం రూపొందించినవారికి కూడా అది తెలిసి ఉండవచ్చునని ఆయన అన్నారు.

నిరాయుధీకరణంపై ఒప్పందం కుదరకుండా చేసే ప్రయత్నంలో పశ్చిమ రాజ్యాలు పర్యవేక్షణగురించి నిరంతరాయంగా మాట్లాడుతున్నవని శ్రీ గ్రోమికో చెప్పారు. ఒప్పందం కుదరకుండా చేయడంలో బ్రిటన్ కూడా ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నదని అణస్త్రాల నిర్మాణంలో ఇతరదేశాలతో సమానమైన స్థాయికి రావాలని బ్రిటన్ కోరుతున్నదని ఆయన చెప్పారు.

రాకెట్లనే కాక అన్నిరకాల అణు, ఉదజని బాంబుల పరీక్షలను, ఉపయోగాన్ని నిషేధించడానికి వెంటనే ఒప్పందం జరుపుకోవాలని శ్రీ గ్రోమికో ప్రతిపాదించారు.

నిరాయుధీకరణం గురించి రాయబారాలు కొనసాగించడంకన్న కొన్ని అంశాలపై అంగీకారం కుదుర్చుకోవడం ప్రధానమని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయన ఇంకా ఈ దిగువ సూచించిన ప్రతిపాదనలు చేశారు: జర్మనీలో ఉన్న విదేశాల సైన్యాలలో మూడవవంతు తగ్గించాలి. ఉత్తర అట్లాంటిక్ వార్సా సంధిసంస్థల సభ్యదేశాలలో ఉన్న విదేశాల సైన్యాలను కూడా కొంతవరకు తగ్గించాలి. విదేశాలలోని సైనిక స్థావరాలు విచ్చేదం చేయాలి. అణ్వస్త్రాలు కలిగి ఉన్న దేశాలు అణ్వస్త్రాలు కొని, వాటినికలిగిన సైన్యదళాలను కొని తమ సరిహద్దులు దాటి పంపకూడదు.

శాంతియుతమైన విధానాన్ని అనుసరిస్తున్న దేశాలు కూడా నిరాయుధీకరణ రాయబారాలలో పాల్గొనడానికి అవకాశం కల్పించాలని శ్రీ గ్రోమికో సూచించారు.

సికిందరాబాదు కంటోన్మెంటు బోర్డు

హైదరాబాదు, అక్టోబరు 10:— సికిందరాబాదు కంటోన్మెంటుబోర్డు ఎన్నికలలో మూడవ వార్డు జనరల్ స్థానానికి పోటీచేయడానికి శ్రీ కు.ఎం. నరసింహారావును కాంగ్రెసు అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు, స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణమండలి నిర్ణయించింది.

సిరియాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితిపట్ల ఆందోళన ఏమీ లేదని మంత్రివర్గం ప్రకటించాలని ఆ సంఘం కోరినది.

విదేశాంగ మంత్రి డాక్టర్ ఛార్లెస్ మాలిక్ న్యూయార్కునుంచి తిరిగివచ్చే పర్యంతం ఈ విషయంలో ఎలాంటి చర్యలు జరపకుండా ఉండడానికి లెబనాన్ మంత్రివర్గం ఈ రోజున నిశ్చయించినది.

నాసర్‌తో ఇరాక్ ప్రధాని చర్చలు

బాగ్దాద్, అక్టోబరు 10: ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను, ఈజిప్టు నాయకులను కలుసుకొనడానికి త్వరలో కైరో దర్శించనున్నట్లు ఇరాక్ ప్రధాన మంత్రి శ్రీ అలీజవదత్ ఈ రోజున ప్రకటించారు. ఆయన ఏ తేదీని కైరో వెళ్ళేది ఇంకా నిర్ణయం కాలేదు.

సిరియాలో రష్యా శిక్షకులు

ఫ్రాంక్‌ఫర్ట్, అక్టోబరు 10: రష్యా ఇచ్చిన టాంకులు నడపడంలో సిరియా సైనికులకు శిక్షణ గరపడానికి దాదాపు పదిమంది సోవియెట్ శిక్షకులు సిరియాలో ఉన్నారని సిరియా అధ్యక్షుడు శ్రీ షుక్రీ ఎల్ కువాట్లీ 'ఫ్రాంక్‌ఫర్టర్ జైయిటుంగ్' పత్రిక విలేఖరితో చెప్పారు. (రష్యా సైనికుడు ఒక్కడు అయినా సిరియాలో లేడని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నికితా క్రుష్చేవ్ 'న్యూయార్కు టైమ్స్' పత్రిక విలేఖరితో ఇటీవల చెప్పారు.)

మొదటి ప్రణాళికలో ఆదాయవృద్ధి శూన్యం

జనాభా పెరుగుదలనుబట్టి పథకాలువేయాలని దేశముఖ్ భావం

త్రివేండ్రం, అక్టోబరు 10: "మొదటి ప్రణాళికా కాలంలో జనాభా పెరుగుదల దృష్ట్యా జాతీయాదాయం పెరుగుదల శూన్యం అని చెప్పవచ్చును. ఈ ప్రమాణంలో 85 ఏళ్ళలో జనాభా రెట్టింపు అవుతుంది. అందువలన జనాభా పెరుగుదలను గమనించి ప్రణాళికలను తయారు చేయటం అవసరం" అని విశ్వవిద్యాలయ విరాళ సంఘాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ చెప్పారు.

"ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ద్వితీయ ప్రణాళికను తయారు చేశారు. పదిహేను ఏళ్ళలో జాతీయ ఆదాయం రెట్టింపు కావగలదని ఆశించారు. ప్రస్తుతపు నడకనుబట్టి చూస్తే సమిష్టి కృషిఫలితంగా పదునెనిమిది ఏళ్ళల్లో లక్ష్యం నెరవేరవచ్చని అనుకుంటాను." అని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

"ద్వితీయ ప్రణాళిక అమలులో ప్రధానమైనచిక్కు విదేశీ వినిమయం తగినంతగా లభ్యం కాకపోవటం ఇందుకు మిగులుతో తులతూగుతున్న దేశాల సహాయం అర్థించవలసి వస్తోంది. షరతులు లేకుండా అప్పు అడిగే అధికారం వుంది. అప్పు జాతీయ అంతర్జాతీయ విధానాలకు అనుగుణంగా వుండాలి. అల్లా అప్పు లభ్యతేతప్ప ఏదో విధంగా నిర్వహించినా అనుకున్నట్లుగా ప్రణాళిక అమలుజరగటం దుర్లభం అవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాల ఫలితంగా ప్రణాళిక విజయవంతం కాగలదు." అని అన్నారు.

"ఉద్యోగ కల్పనాశక్తి విషయంలోనే ద్వితీయ ప్రణాళిక కొంచెం ఆందోళన కలిగిస్తోంది. అందువలన విద్యావంతులలో నిరుద్యోగం ఎక్కువ గావున్న కేరళ రాష్ట్రం ఆందోళన పడటం సహజం. కనుక, ద్వితీయప్రణాళికలో శూరళకు కేటాయించిన మొత్తాలను తగ్గించకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిక్కచ్చిగా చెప్పాలి. ఈ రాష్ట్రానికి రు. 87 కోట్లు కేటాయింటారు. ఆ మొత్తాన్ని సక్రమంగా వినియోగిస్తే ఎంతైనా పనిచేసి ఉద్యోగావకాశాలను ఎక్కువ చేయవచ్చును." అని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

అస్సాం ముఖ్యమంత్రి పదవి

బిష్ణురాంమేధీవదులుకొనే సూచన

గౌహతి, అక్టోబరు 10: ఆరోగ్యం సరిగా లేనందున అస్సాం ముఖ్యమంత్రి పదవిని, శ్రీ బిష్ణురాంమేధీ వదులుకొంటారని ఇక్కడ ఊహాగానం బయలుదేరింది.

శ్రీ మేధీ త్వరలోనే పార్టీ అనుమతి కోరతారని స్థానిక దినపత్రిక ఒకటి వార్త ప్రకటించింది. ఈ వార్త నిజమనిగాని అబద్ధమనిగాని ముఖ్యమంత్రి సన్నిహితులెవరూ చెప్పలేరు.

10 రోజులపాటు పూరీలో గడిపి కొంచెం కోలుకొని నిన్ననే శ్రీ మేధీ ఇక్కడికి వచ్చారు. కాని మళ్లీ జబ్బుపడ్డారు.

పొనుబలం పుంజుకొంటోంది

బ్యాంకు వడ్డీ పెంచిన ఫలితం

లండన్, అక్టోబరు 9: బ్యాంకువడ్డీ పెంచినది లగాయతూ, పౌను విలువ క్రమేపీ బలపడుతోంది. క్రితం జూలైలో సూయెజ్ కాల్వ జాతీయం అయినది మొదలు, ఈనాడున్న ఇంత బలం పౌండింగుకు ఎన్నడూ లేదు. అమెరికన్ డాలర్, జర్మన్‌మార్కు ఇంకా ఇతర దేశాల ద్రవ్యమానాలతో, అధికారికంగా నిర్ణయించిన మారకం విలువకన్నా, పౌండుకు ఇప్పుడు ఎక్కువ విలువ ఉంది. మూడు వారాలక్రితం స్టర్లింగ్ ఎన్నడూ లేనంత అధోగతికి పడిపోయింది. కారు చౌకగా డాలర్లు, మార్కులు బ్రిటన్‌కోల్పోతూ ఉండేది. ఇప్పుడా పరిస్థితి అంతా మారిపోయింది. స్టర్లింగు అధోగతిలో ఉన్నప్పుడు కోల్పోయిన డబ్బు కొంత ఇంగ్లాండ్ బ్యాంకు రాబట్టుకో గలుగుతున్నట్లు కనిపిస్తున్నది.

అక్కడి కక్కడ జరిగే బేరాలకన్నా, వాయిదా బేరాలకు ఇప్పుడు మంచి గిరాకీ తగిలింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధనా ఫలితం

వాల్తేరు, అక్టోబరు 9: శారీరక శాస్త్రంలో ఎం. ఎస్. సి. డిగ్రీకోసం శ్రీ జి. రామదాసు సమర్పించిన పరిశోధనా వ్యాసాన్ని పరిశీలించిన అనంతరం పరీక్షాధికారులు ఆయన ఆ డిగ్రీకి అర్హుడుగా నిర్ణయించినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.

శ్రీ రామదాసు పరిశోధించిన విషయం: "స్టడీస్ ఇన్‌రెస్పిరేషన్."

కృత్రిమ గ్రహం తెలిపే సమాచారం

1 వ పుట తరువాయి

గ్రహ గతిని బాగా పరిశీలించారు. దానిరంగు పసుపుపచ్చగా ఉందని చెప్పారు.

అంతరిక్ష వాతావరణం మరి పల్చన

అంతరిక్ష వాతావరణం, ఇదివరలో శాస్త్రవేత్తలు అనుకున్నదానికంటే చాలా పల్చగా ఉన్నదని రష్యా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇది వరకు ఊహించిన సాంద్రతే గనక అంతరిక్ష వాతావరణంలో ఉన్నట్లుంటే, స్పుత్నిక్ ప్రయాణం ఇంత సాఫీగా సాగేది కాదు. ప్రస్తుతం స్పుత్నిక్‌కు తటస్థిస్తున్న వాతావరణపు రాపిడి, చెప్పుకోదగిన మోతాదులో లేదు.

అంతరిక్ష వాతావరణ సాంద్రత, వత్తిడిశక్తి, అక్కడి శీతోష్ణాలనుబట్టి తెలుస్తాయి. అక్కడి శీతోష్ణాలు ఇది వరకు అనుకున్నంత ఎక్కువగా లేనట్లు కృత్రిమగ్రహ ప్రసారాలు తెలుపుతున్నాయి. ఏమాత్రం రాపిడీ నిరోధించకపోతే, స్పుత్నిక్ ఇలాగే ఎంతో కాలం తిరగకలుగుతుంది. స్పుత్నిక్ ఇచ్చే సమాచారాన్నంతా బాగా పరిశీలించిన తర్వాతగానీ అసలు విషయాలు నిక్కచ్చిగా తేలవు అని రష్యా శాస్త్రవేత్త శ్రీ పలెరిన్ క్రాసావ్‌స్కీ భావిస్తున్నారు.

పరిశోధనలో విశేషం కాదు!

సాంకేతిక కృషిలో సాధించిన విజయమే

రష్యా కృత్రిమ గృహాన్ని వదలడం వారి శాస్త్రపరిశోధనలో సాధించిన గొప్ప విశేషం కాదనీ, అది సాంకేతిక కృషిలో సాధించిన (పరిశోధనా ఫలితాలను అమలుచేయడంలో సాధించిన) విజయమేననీ చికాగోలో సమావేశమయిన విద్యుచ్ఛక్తి శాస్త్రవేత్తలు అభిప్రాయ పడ్డారు.

కృత్రిమగ్రహ ప్రయోగానికి సంబంధించిన శాస్త్ర సిద్ధాంతం అందరూ ఎరిగినదే. రవ్యస్త్ర సాధన ఆ సిద్ధాంతాల ప్రకారం తగు సరంజామాను సమకూర్చుకుని దాన్ని ప్రయోగించడమే అని డెయర్ బోరన్ ఖగోళ పరిశోధనాలయ డైరెక్టరు డాక్టరు కొజాస్ట్రాండ్ వివరించారు. అమెరికా కూడా స్పుత్నిక్ లాంటి గోళాన్ని తయారుచేసే ఉంది అని కూడా చెప్పారు.

అంచెలు అంచెలుగా పోగల అస్త్రాన్ని నిర్మించడంలో రష్యా చూపిన చాతుర్యాన్ని ఈ శాస్త్రవేత్తలందరూ మెచ్చుకున్నారు.

"రష్యా పడిలిన ఉపగ్రహం, ధృవం దిశగా తనుకోణంలో పైకిపోయింది. అందుకు విద్యుచ్ఛక్తి గణిత యంత్రాలను తగువిధంగా తయారుచేసుకొనవలసి ఉంది. కొంచెం కష్టమైనపని. అమెరికా కృత్రిమగ్రహ ప్రయోగాన్ని, భూమి తిరిగే దిశను అనుసరించి చేయాలని పథకం వేసుకున్నది" అని చికాగో శాస్త్రవేత్త డాక్టరు జాక్ సింప్సన్ అన్నారు.

"అమెరికా వెంటనే చంద్రమండలం చుట్టూ తిరిగే రాకెట్‌ను ప్రయోగించాలి. అది భూమికి తిరిగివచ్చే ఏర్పాటు కూడా ఉండాలి. అయితే దాని ఫలితాలు ఎలా ఉంటాయో చూసుకుని మరీ చేయాలి" అని మరొక శాస్త్రవేత్త శ్రీ విన్‌సెంట్ కుషింగ్ అన్నారు.

అంతరిక్షయానానికి ఉపయోగించే దుస్తులు

అమెరికా శాస్త్రవేత్త ఒకరు అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు వేసుకోటానికని తయారుచేసిన ప్రత్యేకదుస్తులు (స్పేస్ సూట్) ధరించి భూతలంనుండి 95 మైళ్లు ఎత్తు ప్రదేశాన గల పరిస్థితులను మచ్చుచూడగలిగారు. అయితే భూమిమీద ఉండి అయిన ఈపని చేశారు.

బాల్టిమోర్‌లో అమెరికా వైద్యానికి దళం తాలూకు అల్టిట్యూడ్ సిమ్యులేటర్స్ లేబరేటరీవద్ద ఆయన ఈ పని చేశారు. ఇది వలచని వాతావరణ పరిస్థితులను ఏర్పాటుచేయడానికి వీలైన ఏర్పాటు గల పరిశోధనశాల.

కాలిఫోర్నియా రాష్ట్రం, బెవరీ హిల్స్‌లోగల లిట్టన్ ఇండస్ట్రీస్ సంస్థ తాలూకు శాస్త్రవేత్త అయిన నీల్సు జెన్సన్, ఆకాశంలో బాగా ఎత్తు ప్రదేశాలలో ఉండే పీడనశక్తి గల దుస్తులు ధరించి, పూర్తిగా శూన్యంచేసిన ఒక గదిలో 95 మైళ్ళఎత్తు ప్రదేశానఉండే వాతావరణ పరిస్థితులు కల్పించి అందులోఉండి ఈ పరిశీలన చేశారు.

శాస్త్రవేత్తలు ఈ గదిలో ఉండి వివిధ పదార్థాలలో జరిగే ప్రక్రియలను గమనించటం సాధ్యమవుతుంది. అత్యున్నత ప్రదేశాల పరిశీలనావిభాగాన్ని తయారు చేయటంలో కార్యవిభాగాలు తదితర పరిశీలనలు కూడా జరపటం సాధ్యపడుతుంది.

నూరుమైళ్ళ ఎత్తు ప్రదేశాల అంతరిక్షంలో అతి తక్కువ పీడనం గలిగి ఉంటే పరిస్థితులలో కలిగే భౌతిక విలక్షణాలు, సాధన సామగ్రి ఎట్లా పనిచేస్తవనే మొదలైన సమాచారాన్ని శాస్త్రవేత్తలు తయారుచేస్తున్నారు.

అంతరిక్షయానానికి విద్యుత్ రాకెట్

విద్యుచ్ఛక్తి రాకెట్ - విశ్వాంతరాళంలో ప్రయాణంకోసం పరిశోధిత యంత్రం సమాచారాను, అమెరికా ప్రభుత్వ శాస్త్రజ్ఞులు మొట్టమొదటి సారిగా క్లీవ్‌లాండ్‌లో ప్రదర్శించారు.

ఈ సమాచారాను ఆకాశయాన జాతీయ సలహాసంఘం దేశంలోకెల్ల ఉన్నత విమానయాన శాస్త్ర పరిశోధక సంస్థ తయారుచేసింది.

విద్యుత్కణ గమనసాధనం (ఎలెక్ట్రికల్ పార్టికల్ ఏక్సిలిరేటర్) అనే మరోపేరుకూడా ఉన్న విద్యుచ్ఛక్తి (అయోనిక్) రాకెట్, భూమి ఆకర్షక పరిధులకు అతీతలకూడా అంతరిక్షంలో దీర్ఘకాలంపాటు గంటకు 25 వేలమైళ్లకు మించిన వేగంతో కూడా ప్రయాణించే అవకాశం ఉన్నదని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

విమానప్రయాణికుల్ని, గంటకు 2600 మైళ్ల వేగంతో-అంటే ధ్వనివేగంకంటె నాలుగురెట్లు తీసుకుపోగలటర్బో-జెట్ యంత్రాలను నిర్మించవచ్చునని పరిశోధనవల్ల తెలుస్తున్నట్లు సైన్యసంఘం తెలుపుతున్నది.

పరమాణువులలో నుంచి విద్యుత్కణాలను (ఎలెక్ట్రాన్స్) విసర్జిస్తూ ఆ పరమాణువులకు ధన విద్యుదంశాన్ని అపాదింపచేసే పద్ధతిపైన ఈఅయోనిక్ రాకెట్ పనిచేస్తుంది. ఇలా విద్యుదంశాలను ఆపాదించిన పరమాణువులను ప్రయోగించిగంటే శక్తిపుట్టించవచ్చు. ఈ విధంగా పుట్టించే శక్తికొద్దీ-సుమారు పదిపౌనులు అంచెలపైనపనిచేసే రాకెట్‌లో శక్తి 1,30,000 పౌనులు అయినా వాయువు అవరోధంలేని ఉపగ్రహాలు సంచరించే భూమ్యుపరిభ్రమణతలంలో గంటకు 18 వేల మైళ్ల వేగం అందుకొన్న వాహనాలకు సరిపోతుంది.

విశ్వాంతరాళంలో ప్రయోగించే ఈ వాహనాన్ని, బహుశా మామూలు రాకెట్ యంత్రమే ముందు అంతరిక్షంలోకి తీసుకుపోవలసి ఉంటుంది.

ఈ రంగంలో పరిశోధనలో విద్యుచ్ఛక్తి (అయోనిక్) రాకెట్ సమానా తొలిదశలోది మాత్రమే. అణుశక్తితో సహా విశ్వయాన వాహనాలకు శక్తి చేకూర్చే అధికారాలు ఇంకా అనేకరకాలున్నాయి.

గోవా అజ్ఞాత వీరులపై దిగ్బంధం

పోర్చుగీసు హంగామా: ఒకరోడ్డుమూసివేత

బొంబాయి, అక్టోబరు 10: అజ్ఞాతంగాఉంటూ, గోవా విముక్తిఉద్యమం పోరాటంసాగిస్తున్న జాతీయ కార్యకర్తలనుఅదుపులో పెట్టాలనే ఉద్దేశ్యంతో పోర్చుగీసు సైనికులు, పోలెం-కొంకణ్‌రోడ్డుబందుచేశారు. ఈరోడ్డుగోవాలోఉంది. బెల్‌తుపాకులు, శిక్షిణ్ణికత్తులు, పిరంగులు-పరిహద్దు పొడుగునా పెట్టి, ఈరోడ్డును సైన్యం కాపలా కాస్తుంది. మామూలు రాకపోకలన్నీ నిలిపివేశారు. అనుమతి ఉన్నవారిని కూడా యీరోడ్డుపై జళ్ళనివ్వకపోవడంతో, భారతదేశం పాఠశాలల్లో చదువుకొంటున్న స్కూలు ఫైనల్ గోవావిద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయారు.

పోలంసరిహద్దు వెంబడి సాయుధ కవాతులాలలో 500 మంది పోర్చుగీసు సైనికులు, బ్రెన్‌తుపాకులతో కాపలా ఉన్నారని, గోవా జాతీయ వర్గాల ద్వారా తెలిసింది.

భారతభూభాగంపై కాల్పులు

కార్వార్, అక్టోబర్ 10: పోలెం వద్దఉన్న పోర్చుగీసు గస్తీదళం నిన్న పట్టపగలు భారత భూభాగంపై 2 గంటలసేపు కాల్పులు జరిగింది. చాలాగుండ్లు మనవైపువచ్చి పడ్డాయి. ఈ కాల్పుల మూలంగా గోవా భారతదేశాలమధ్య తపాలారవాణా ఆగిపోయింది. కార్వార్-గోవాసరిహద్దుపై ఇంత తీవ్రంగా కాల్పులుసాగించడం ఇది రెండవసారి. మొన్న మంగళవారం రాత్రి 8 గంటలసేపు నిర్విరామంగా పోర్చుగీసుసైన్యం గుండ్లు విరజిమ్మింది.

గ్రంథ ప్రచురణ: శ్రీ కళా సలహా

(1 వ పుట తరువాయి)

గద్యయుగమనిపిలవవచ్చున్నారు. "ఖండకావ్యాలు వ్రాసే కవులున్నారు కాని పెద్ద గ్రంథాలు వ్రాసేవారు బహు అరుదు. నేటి తెలుగు సాహిత్యంలో ఇలాంటివారు ఐదారుగురుకన్నా ఎక్కువ లేరు. శ్రీ విశ్వనాథ ఈ శ్రేణిలోవారే. సీతాదేవి గ్రంథాన్ని ముద్రించి ప్రచురిస్తే ఈ శ్రేణిలోకి వస్తుంది. ఖండకావ్యాలంటే, వర్ణబురుగులో మెఱపు తీగల్లాంటివి. అద్భుతమైన వెలుగు ఇస్తుంది. కాని నిరుపయోగం" అని శ్రీ వెంకటావధాని అన్నారు.

కేంద్రరైల్వే కార్మికులు సమ్మెచేసే సూచన

బొంబాయి, అక్టోబరు 10: సమ్మె శాలటులో పాల్గొన్న 55 వేలమంది కేంద్ర రైల్వే కార్మికులలోను నూటికి 90 మంది సమ్మెచెయ్యడానికి అనుకూలంగా ఓటువేశారని కేంద్ర రైల్వేకు సంబంధించిన జాతీయ రైల్వే పనివారి సంఘం నేడు ప్రకటించారు.

రాజీప్రయత్నాలు భగ్నమైపోయే పక్షంలో కేంద్ర రైల్వే కార్మికులు తేదీ నవంబరు 14 వ తేదీనుంచీ సమ్మెచెయ్యగలరని పై ప్రకటన తెల

సిరియాపై దాడికి టర్కీకి డల్లెస్ ప్రోద్బలం

పశ్చిమాసియాలో యుద్ధం వచ్చే ప్రమాదం: కృష్చేవ్ హెచ్చరిక

న్యూయార్కు, అక్టోబరు 10: పశ్చిమాసియాలో యుద్ధం వచ్చే ప్రమాదం ఉన్నదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నికితా కృష్చేవ్ ప్రకటించారు. టర్కీ సిరియాపై దాడిజరిపి ఆయుధాన్ని ప్రారంభించేటట్లు చేయడానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ప్రయత్నిస్తున్నారని శ్రీ కృష్చేవ్ ఆరోపించారు.

'న్యూయార్కు టైమ్స్' పత్రిక ప్రధాన విలేఖరి శ్రీ జేమ్స్ రెస్టన్‌లో మాట్లాడుతూ శ్రీ కృష్చేవ్ క్రిందటి సోమవారం చేసిన ప్రకటనలోని 8 వ భాగాన్ని ఈపత్రిక నేడు ప్రచురించినది. ఇదే ఆఖరి భాగం.

తన ఆరోపణలను పరిశోధించి నిజంతేల్పుకోమని శ్రీ కృష్చేవ్ అమెరికా సెనేట్‌ను సవాల్ చేశారని శ్రీ రెస్టన్ తెలియపరచారు.

'ఒక్కరోజు ఉండదు'

యుద్ధం అంటూవస్తే "టర్కీ ఒక్కరోజు కూడా నిలవదు" అని శ్రీ కృష్చేవ్ హెచ్చరించారు.

అమెరికాను ఉద్దేశించి శ్రీ కృష్చేవ్ ఇలా అన్నారు: "యుద్ధంవస్తే మేము టర్కీకి సమీపంగా ఉన్నవాళ్ళం, మీరు దూరంగా ఉన్నవారు. క్షిపణులు కాల్పులు సాగించడం ప్రారంభిస్తే, రాకెట్లు కూడా ఎగరడం ప్రారంభం అవుతుంది. అప్పుడు పరిస్థితి చెయ్యి దాటిపోయి ఆలోచించడంవల్ల ప్రయోజనం ఏమీ ఉండదు."

అరబ్ రాజ్యాలు జోర్డాన్, ఇరాక్‌లను సిరియాపై ఉసిగొల్పమని శ్రీ డల్లెస్ విదేశాంగశాఖ అధికారి శ్రీ లాయ్ హెండర్సన్‌ను ఆదేశించారని కూడా శ్రీ కృష్చేవ్ ఆరోపించారు.

అది విఫలమైనదని, ఇటీవల పశ్చిమాసియా దర్శించి వచ్చినప్పుడు శ్రీ హెండర్సన్ టర్కీపై ఒత్తిడి తెచ్చారని శ్రీ కృష్చేవ్ అన్నారు.

ఈ ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయా అని శ్రీ రెస్టన్ ప్రశ్నించగా శ్రీ కృష్చేవ్ ఇలా చెప్పారు: "శ్రీ డల్లెస్‌నే అడుగమని మీకు సూచిస్తా. దేవుని ప్రార్థించడం అయినకు అలవాటు కనుక ప్రమాణంచేసి, తాను శ్రీ హెండర్సన్‌కు అలాంటి ఆదేశాలు ఇచ్చినదీ లేనిది. చెప్పమనండి.

"సిరియాతో టర్కీ యుద్ధానికి దిగేటట్లు చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. దానిని నిరోధించడానికి మా యావచ్ఛక్తితో కృషి చేయగలము."

అగ్నేయాసియాకు సాంకేతిక సహాయం

జపాను రాయబారి ప్రకటన

హాంకాంగ్, అక్టోబరు 8: అగ్నేయాసియాలో చాలా దేశాలు తమ దేశీయాభివృద్ధి ప్రణాళికలకోసం సాంకేతిక సహాయం ఇవ్వవలిసిందని జపానుకు రాయని జపాన్ రాయబారి శ్రీ అటారుకోబయాషి ఈ వేళ ఇక్కడ విల్లడించారు. అయితే లావోస్, ఉత్తర వియత్నామ్ దేశాలను తమ సంచార కార్యక్రమంలో చేర్చలేదనీ, తాము చెప్పిన విషయం ఆ దేశాలకు అన్వయించదనీ ఆయన అన్నారు.

శ్రీ కోబయాషి అయిదువారాల పాటు అగ్నేయాసియాలో పర్యటించారు.

అగ్నేయాసియా దేశాలన్నిటిలోను అభివృద్ధి కార్యక్రమాలకోసం ధనసంపాదనమే సామాన్య సమస్యగా ఉన్నదని ఆయన చెప్పారు. అయితే ఆయా దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలుచూచి చాలా ఆనందించామని శ్రీ కోబయాషీ చెప్పారు.

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు శాఖ-ఆంధ్రప్రదేశ్
విజయవాడ సర్కిలు

పనిపేరు:-గుంటూరుజిల్లా తాడికొండ గవర్నమెంటు టెక్నికల్ ట్రైనింగ్ పాఠశాల భవనమును కట్టుట.

పైన ఉదహరించిన పనికి సీలువేసిన టెండర్లు యల్. యస్. ఫారములో పి. డబ్ల్యు. డి. విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే విజయవాడలో, వారి ఆఫీసులో 7-11-57 తేదీ సాయంత్రం 4 గంటలు వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగు ఇంజనీరు గారికి దరఖాస్తు చేసుకోవలెను.

టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తు 28-10-57 తేదీలోపుగ అందవలెను.

రు.న.పై.

టెండరు షెడ్యూల్సు ఖరీదు	10.20
ప్రథమ ధరావతు	రు. 4850
అదనపు ధరావతు	రు. 4850

సం. సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు. పి.డబ్ల్యు.డి.
విజయవాడ-2.

నిరాయుధీకరణ పరిశీలక సంఘం

సమితిలో భారతప్రతిపాదన

న్యూయార్కు, అక్టోబరు 9: నిరాయుధీకరణం విషయంలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించే నిమిత్తం తయారుచేసిన రెండు తీర్మానాల ముసాయిదాను మార్పుచేసి, భారత ప్రతినిధివర్గం వాటిని ఈరోజున పత్రికలకు విడుదల చేశారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్, సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ నిన్న ఈసందర్భంలో సమితి నిరాయుధీకరణ ఉపసంఘంలో అమెరికా ప్రతినిధిగా ఉన్న శ్రీ హెరాల్ స్టాసెన్‌లో సంప్రతింపులు జరిపారు.

నిరాయుధీకరణ సంఘం

నిరాయుధీకరణ సంఘం విషయంలో భారతదేశం ప్రతిపాదించనున్న తీర్మానంలో ఇలా ఉన్నది: నిరాయుధీకరణ సంఘం నివేదికను పరిశీలించడమైనది. అణ్వస్త్రాలకు సంబంధించిన సమస్యలు గురించి నిరాయుధీకరణ ఉపసంఘం జరిపిన చర్చలవల్ల చాలఅభివృద్ధి సాధించడమైనది. నిరాయుధీకరణ సంఘనివేదిక పరిశీలించగా రెండు భిన్నమైన దృక్పథాలు ఉన్నవని, సమాధానం కుదరలేదని స్పష్టం అవుతున్నది.

"తత్సంబంధమైన దేశాలు వెంటనే ఒకసంఘం ఏర్పరచడానికి అంగీకరించవలసి ఉన్నది. ఆ సంఘంలో ఈ రెండు భిన్నమైన దృక్పథాలకు అంకితమైన పక్షాలకు ప్రాతినిధ్యంవహించే దేశాలు సమానసంఖ్యలో సభ్యత్వం కలిగి ఉండాలి. అవికాక ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన ఇతర దేశాలు కూడా సభ్యత్వం కలిగిఉండాలి.

"ఆవిధంగా ఏర్పడేసంఘం ఇంతవరకు సాధించిన అభివృద్ధిదృష్ట్యా ఈ దిగువ సూచించిన విషయాలు పరిశీలించి నిరాయుధీకరణ సంఘానికి సముచితమైన సూచనలు చేయవలసి ఉంటుంది.

1. ఇకముందు అన్ని దేశాలలోను శాంతియుతమైన ప్రయోజనాల కొరకు మాత్రమే అణుపదార్థాలను ఉత్పత్తి చేయడం ఎప్పటినుంచి ప్రారంభించవలసినది.

2. అణు ఉదజని బాంబులను ఉపయోగించకుండా ఉండడము.

3. ప్రస్తుతం నిలువలో ఉన్న అణు ఉదజని బాంబులను విచ్ఛిన్నంచేసి, తద్వారా లభించే అణుపదార్థాలను శాంతియుతమైన అవసరాలకు ఉపయోగించడము.

4. అన్నిదేశాలకు నమ్మకం కలుగజేసే నిమిత్తం సంప్రదాయ బద్ధమైన ఆయుధాలకు సంబంధించిన ఒడంబడికలు అమలు జరిగేటట్లు చూడడానికిగాను పర్యవేక్షణకు, కంట్రోలుకు అవసరమైన ఏర్పాట్లు.

"సాంకేతిక నిపుణుల సహాయం పొందడానికి పరిశీలక సంఘానికి అధికారం ఉంటుంది. పరిశీలకసంఘమే సాంకేతిక నిపుణులను ఎన్నుకొనవలసి ఉంటుంది. పైన వివరించిన అంశాల విషయంలో పరిశీలక సంఘం చేసే సూచనలు అమలు జరిగేటట్లు చూడడానికి తగు పద్ధతులు రూపొందించే విషయంలో సాంకేతిక నిపుణులు పరిశీలకసంఘానికి సలహా ఇచ్చి తోడ్పడతారు.

పరిశీలక సంఘానికి అవసరమైన సౌకర్యాలను సమితి ప్రధాన కార్యదర్శి కల్పించవలసి ఉంటుంది.

"అన్నిరకాల సాయుధ బలాలను, యుద్ధ పరికరాలను క్రమపద్ధతిలో ఉంచడము, పెరగకుండా చూడడము, సక్రమమైన విధంగా తగ్గించడము: అణు ఉదజని బాంబులను తగ్గించడం, నిషేధించడం గురించి అంతర్జాతీయ ఒడంబడిక జరుపుకోవడము."

అణ్వాస్త్ర పరీక్షలు

అణ్వస్త్ర పరీక్షలకు సంబంధించిన తీర్మానంలో ఇలా ఉన్నది:

అణ్వస్త్రాల పరీక్షలవల్ల, వాటిని కొనసాగించడం వల్ల సంభవించే పరిణామాలు ప్రపంచంలో అంతటా భయాందోళనలు అధికమైనవి. ఈ పరీక్షలవల్ల విడుదలయ్యే అణురజం మూలంగా ఇప్పటి తరాలవారికేకాక ముందు తరాలవారికి, అన్నిరకాల ప్రాణులకు విపత్తూ చేకూరే ప్రమాదం ఉన్నది. అణ్వస్త్రాల పరీక్షలు కొనసాగించే దేశాలసంఖ్య ఇటీవల పెరిగినది. ఇకముందు ఇంకా పెరిగే అవకాశం ఉన్నది. వాటివల్ల ప్రమాదం కూడా అధికం అవుతుంది.

"అణ్వస్త్ర పరీక్షలనిలుపుదల ప్రపంచంలో ప్రైమ్యం తగ్గడానికి ఒప్పందాలు కుదరడానికి ఆస్కారం కల్పిస్తుంది.

"ఇక ఏమాత్రం కాలవిలంబనం జరుగకుండా వాటిని నిలుపుచేయవలసి ఉన్నది. ఇది సాధ్యం కూడా.

"అణు ఉదజని బాంబుల ప్రేలుడు కనుగొనడం సాధ్యంకాదనే అనుమానం ఉన్నది. ఈవిధమైన అనుమానాలు నివారణ చేయడం అవసరం. అందువల్ల శాస్త్రీయసాంకేతికనిపుణులసంఘాన్ని వెంటనే నియమించడానికి తత్సంబంధమైన దేశాలు అంగీకరించాలి. ఆ సంఘంలో రెండు భిన్నమైన దృక్పథాలు కలిగిన పక్షాల ప్రతినిధులు సమానమైనసంఖ్యలో సభ్యులుగా ఉండాలి. వారుకాక ఉభయ పక్షాలకు అంగీకారయోగ్యమైన ఇతర దేశాల నిపుణులు కూడా సభ్యులుగా ఉండాలి.

"అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల ఆచరణలోనికి వచ్చేటట్లు చూచి, వాటిని అదుపులో ఉంచడానికి ప్రపంచంలో అన్ని ప్రాంతాలలోను వెలకొల్పవలసిన పర్యవేక్షక వ్యవస్థనురించి ఆ నిపుణుల సంఘంవారు నిరాయుధీకరణ సంఘానికి సూచనలు చేయవలసి ఉంటుంది.

"తత్సంబంధమైన దేశాలు అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయడానికి వెంటనే అంగీకరించి, తమ అంగీకారాన్ని సమితి ప్రధాన కార్యదర్శికి తెలియపరచాలి.

"ఒక్కొక్క దేశము తన అంగీకారం తెలియపరచగానే సమితి ప్రధాన కార్యదర్శి ఆ విషయం తత్సంబంధమైన ఇతర దేశాలకు తెలియపరచాలి.

"తత్సంబంధమైన దేశాలుఅన్నీ తమ అంగీకారం తెలియపరచిన వెంటనే అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల అమలులోనికి వచ్చినట్లు సమితి ప్రధాన కార్యదర్శి ప్రకటించవలసి ఉన్నది.

"ప్రపంచంలో యెక్కడ అలాంటి పరీక్షలు జరిగినట్లు తెలిసినా సభ్య దేశాలు అన్నీ ఆ సంగతి నిపుణుల సంఘానికి తెలియపరచి, ఆ సంఘంతో అన్ని విధాలా సహకరించవలసి ఉన్నది.

"సమితి ప్రధాన కార్యదర్శి నిపుణుల సంఘానికి అవసరమైన సౌకర్యాలు అన్నీ కల్పించి, తోడ్పడవలసి ఉన్నది.

భారతి తీర్మానాలపై వ్యాఖ్యానించడానికి అమెరికా ప్రతినిధి నిరాకరించారు. ప్రస్తుతం ఉన్న నిరాయుధీకరణ సంఘము, ఉపసంఘము బాగానే పనిచేస్తున్నవని, ఇప్పుడు వాటి స్వరూపం మార్చడం మంచిదికాదని ఆయన చెప్పారు.

నిరాయుధీకరణానికి సంబంధించిన అన్ని అంశాలను తీర్మానాలలో పొందుపరచకపోయినా, ఈ సమస్య పరిష్కరించే ప్రయత్నాలు కొనసాగిందడానికి అవి ఆస్కారం కల్పిస్తాయని భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ పత్రికా విలేఖరులతో చెప్పారు. రాకెట్లు, ఉపగ్రహాలు గురించిన ప్రసక్తి వాటిలో లేకపోవడానికి విశేషమైన కారణం ఏమీ లేదు. నిరాయుధీకరణం గురించిన ప్రతిపాదన తొలగిపోతే, ఆ సమస్య పరిష్కరించడం సులభంకాగలదని శ్రీ లాల్ వివరించారు.

నిరాయుధీకరణానికి జరపవలసిన చర్యల విషయంలో "నిరుపాధికంగా" ఒడంబడడానికి బదులుగా "అన్ని చర్యలపైనా ఒకే పర్యాయం" ఒడంబడడానికి దోహదం ఇచ్చే నిమిత్తం భారతదేశం ఈ తీర్మానాలు తయారుచేసినదనికూడా ఆయన అన్నారు.



'ఆంధ్రపురాణము' కావ్యాన్ని రచించిన శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రికి కోలంకలో సన్మానం: దూర శ్రవణ యంత్రముందు ఉన్నవారు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, వారికి కుడిప్రక్కన శ్రీ సత్యనారాయణశాస్త్రి.

వన్యమృగ సంరక్షణోత్సవాల సందర్భంలో హైదరాబాదులో ఏర్పాటుచేసిన చిత్రాల ప్రదర్శనను చూస్తున్న అడవుల మంత్రి శ్రీ తిమ్మారెడ్డి.

ఆంధ్ర గవర్నరు భార్య శ్రీమతి లలితాసాచార్ ఇటీవల ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో రక్తనిధికి తన రక్తాన్ని దానం చేశారు.

కుమారి సంతోషి: ఢిల్లి ఆంధ్ర సంఘం (కరోల్‌బాగ్)లో ఇటీవల భరతనాట్యం చేసింది.

ఎన్నికలకోసం నేపాల్ ప్రతిపక్షాందోళన

ఖట్మాండు, అక్టోబరు 9:— నేపాల్‌లో ఎన్నికల వాయిదా సమస్యపై దేశవ్యాప్తంగా బ్రహాండమైన ఆందోళన లేవదీయాలని ఈ వేళ బీరగంజ్‌లో జరిగిన సమావేశంలో నేపాల్ ప్రతిపక్షాల సంయుక్త సంఘటన ఏకగ్రీవంగా ఒక నిర్ణయం చేశారని తెలుస్తున్నది. ఈ సంయుక్త సంఘటనలో మూడు నేపాల్ ప్రతిపక్షాలు చేతులు కలిపాయి. వీటిలో మొదటిది నేపాల్ కాంగ్రెసు. రెండవది నేపాల్ జాతీయ కాంగ్రెసు. మూడవది ప్రజా పరిషత్తు.

ఈ మూడుపక్షాల ప్రతినిధులతోను ఏర్పడిన 9 గురు సభ్యులుగల సంయుక్త సంఘటన కార్యవర్గం ఈ ఆందోళనోద్యమం విషయంలో ఒక చిత్తు తీర్మానం తయారుచేసి ప్రతినిధుల ఆమోదంకోసం బహిరంగసమావేశంలో ప్రవేశపెడతారు. ఈ బహిరంగ సమావేశానికి పై మూడుపక్షాలకు చెందిన రెండువందలమంది ప్రతినిధులుహాజరవుతారు.

మొట్టమొదట నిర్ణయించినట్లుగా అక్టోబరు 8 వ తేదీని నేపాల్‌లో సాధారణ ఎన్నికలు జరపడం సాధ్యపడదని నేపాల్ ఎన్నికల సంఘం ఇటీవల ఒక ప్రకటన చేశారు. దానిని ఆమోదిస్తూ, ఎన్నికలు వాయిదా వేస్తూ నేపాల్ రాజొక ప్రకటనచేశారు.

నేపాల్‌లో ప్రతిపక్షాల సంయుక్త సంఘటన జరిపే ఆందోళన కార్యక్రమం అనేకదశలలో సాగగలదనీ, నేపాల్‌లో ఏర్పడిన ఆహారసమస్య ఆర్థిక నిపాదాలు ద్వారా ఈ ఉద్యమానికి చేయూత ఇవ్వగలదనీ అనుకుంటున్నారు.

పై మూడుపక్షాలను ఒకే రాజకీయ పక్షంగా రూపొందించే విషయం కూడా బహిరంగ సమావేశంలో నిర్ణయించవచ్చును.

విదేశాలస్థావరాలకు భారత విధానంవల్ల ప్రమాదం

ప్రపంచ న్యాయస్థానంలో పోర్చుగల్ వాదం

హేగ్, అక్టోబరు 10: "భారతదేశం అవలంబించిన పద్ధతులు విజయవంతంగా కొనసాగినట్లయితే, విదేశాల భూభాగములో స్థావరాలు కలిగి ఉన్న దేశాలు క్రమంగా వాటిని కోల్పోయే ప్రమాదం ఉన్న"దని పోర్చుగల్ ఈ రోజున అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించినది.

భారతదేశంలో ఉన్న దాద్రా, నాగర్ హవేలీ ప్రాంతాలపై పోర్చుగల్ అధికారం కోల్పోయినది. డామన్ ప్రాంతానికి, ఆ ప్రాంతాలకు మధ్య దారి కావాలని కోరుతూ పోర్చుగల్ పెట్టుకొన్న దరఖాస్తుపై ప్రపంచ న్యాయస్థానంలో విచారణ సాగుతున్నది.

మూడు సంవత్సరాల క్రిందట భారత భూభాగంనుంచి సాయుధ దళాలు ఆ ప్రాంతాలపై దండయాత్ర జరిపినవని, దానికి పర్యవసానంగా అని విడిపోవడం ఇతర పోర్చుగీసు ప్రాంతాలతో వాటికి సంబంధం లేకుండా పోవడం జరిగినట్లు పోర్చుగల్ వాదిస్తున్నది. ఈ ఆరోపణను భారతదేశం ఖండించినది.

ప్రపంచ న్యాయస్థాన నిర్బంధ పర్యవేక్షణాధికారం అంగీకరించిన భారతదేశం ఈ వివాదం పరిశీలించే అధికారం మాత్రం న్యాయస్థానానికి లేదని వాదిస్తున్నది. దారి ఉండాలనే హక్కును అంతర్జాతీయ న్యాయం గుర్తించలేదని భారతదేశం వాదం:

"ఏదైనా ఒక సమయంలో ఎంతసైన్యం భారత భూభాగంమీదుగా వెళ్లేది, ఆసైన్యం తనతో కత్తులు కొనటాంకులు కొని, సాయుధ శకటాలు కొని తీసుకొని వెళ్ళేది లేనిది పోర్చుగల్ న్యాయస్థానానికి తెలియపరచలే"దని భారతదేశం తరపున సర్ ఫ్రాంక్ పాస్కిన్ ప్రకటించారు.

పోర్చుగల్ వాదం

పోర్చుగల్ తరపున ప్రొఫెసర్ ఇనోసెన్సియో బెల్లిస్ ఈ రోజున న్యాయస్థానానికి ఇలా నివేదించారు: "భారత భూభాగం చుట్టుముట్టి ఉన్న మా ప్రాంతాలకు దారి కావాలని, వాటితో సంబంధం పునరుద్ధరించుకోవాలని, తిరిగి ఆ ప్రాంతాలలో పాలనాధికారం నిర్వహించాలని మాత్రమే మేము కోరుతున్నాము. ఆ ప్రాంతాలలో పరిపాలనాధికారం వహించే హక్కు మాకు ఉన్నది. అది మాధర్మం కూడా.

"తనకు చెందిన ప్రాంతంతో ఒక దేశానికి సంబంధం లేకుండా చేయడం సమంజసమేనా? ఇతర దేశాలకు చెందిన ప్రాంతాలను ఆ దేశాలనుంచి విడదీసి, వాటికి ఆ ప్రాంతాలతో సంబంధం లేకుండా చేసే హక్కు ఏ దేశానికి అయినా ఉన్నదని చెప్పడం న్యాయమేనా?"

న్యాయస్థానం అధికారం

ప్రపంచ న్యాయస్థానానికి అధికారం లేదంటూ భారతదేశం చేసిన ఆక్షేపణలలో ఆరవ ఆక్షేపణకు శ్రీ బెల్లిస్ సమాధానం చెప్పారు. న్యాయస్థాన పర్యవేక్షణాధికారం అంగీకరిస్తూ భారతదేశం 1940 ఫిబ్రవరి 28 వ తేదిని ఒక ప్రకటన చేసినది. 1930 ఫిబ్రవరి 5 వ తేదీ తరువాత ఏర్పడే వివాదాల విషయంలో మాత్రమే న్యాయస్థానం అధికారం అంగీకరిస్తున్నట్లు భారతదేశం ఆ ప్రకటనలో వివరించినది. (1930ఫిబ్రవరి 5 వ భారతదేశం న్యాయస్థానం అధికారం విషయంలో ఒక ప్రకటన చేసినది) అనురుతు ప్రకారం ఈ వివాదం పరిశీలించే అధికారం న్యాయస్థానానికి లేదని భారతదేశం వాదిస్తున్నది.

శ్రీ బెల్లిస్ ఈసందర్భంలో ఇలా చెప్పారు: "ఈవివాదం ఎప్పుడు ఏర్పడినది? ఇప్పటి విచారణకు కారణమైన ఈవివాదం 1954 లో ఏర్పడినదనేది నిర్వివాదమైన అంశం. ఆసమయంలో పోర్చుగీసు ప్రాంతాలపై దాడి జరిగినది. డామన్‌తో వాటికి సంబంధం లేకుండా పోయినది.

"అలాంటప్పుడు 1930 ఫిబ్రవరి 5 వ తేదీకి ముందు ఈవివాదం ఏర్పడినదని వాదించడం సాధ్యంకాదు. ఇది ఎప్పుడు ప్రారంభం అయినదో తెలుసుకొనడానికి కనీసం 1818 వరకుఅయినా వెనుకకు పోవాలని, వాటి సంఘర్షణ పరిణామమే ఈవివాదమని భారతదేశం వాదిస్తున్నది. ఇది వాస్తవానికి అనుగుణమైన వాదం కాదు. 1954 నుంచి ఉన్న సంఘర్షణ మాత్రమే మనకు సంబంధించినది. ఆవీడాది మా స్థావరాలకు రాకపోకలు సలపడానికి అంతరాయం కలగడమే ఈవివాదానికి ఆధారం. రాకపోకలకు అంతరాయం కలగడాన్ని పోర్చుగీసు ప్రభుత్వం అధిక్షేపించినది. ఆ ప్రాంతాలకు దారి కావాలని కోరినది. కాని భారత ప్రభుత్వం బహిరంగంగానే పోర్చుగల్‌ను ప్రతిఘటించినది. దానితో ఈ వివాదం ప్రారంభమైనది.

"తన ప్రాంతాలకు దారి కావాలని పోర్చుగల్ కోరుతున్నది. దారి ఇవ్వడానికి భారతదేశం నిరాకరిస్తూన్నది. ఆవిధంగా ఏర్పడిన వివాదాన్ని ఇప్పుడు ప్రపంచ న్యాయస్థానికి నివేదించడం జరిగినది.

"పోర్చుగల్ భారత దేశాన్ని న్యాయస్థానానికి ఎందుకురప్పించింది? 1954 లో మా ప్రాంతాలకు దారి ఇవ్వడానికి భారతదేశం నిరాకరించడము, నాటినుంచి మాకు దారిలేకుండా చేయడమే దానికి కారణం.

"మా హక్కులను భారతదేశం పాటించాలని మేము కోరుతున్నాము. ఈలాంటి అక్రమ చర్యలను అంతం చేయమని భారతదేశాన్ని ఆదేశించమని న్యాయస్థానాన్ని అభ్యర్థిస్తున్నాము.

"దాదాపు రెండు శతాబ్దాల క్రిందట ఆ ప్రాంతాలు పోర్చుగల్ అధికారం క్రిందికి వచ్చినవి. అప్పటినుంచి పోర్చుగల్ వాటిపై సార్వభౌమాధికారం చలాయిస్తున్నది. మా అధికారులు భారత భూభాగంమీదుగా ఆ ప్రాంతాలకు వెళ్ళి వాటిని పరిపాలిస్తున్నారు. వాటిని చేరుకొనడానికి మరొకమార్గం ఏమీ లేదు.

"భారతదేశం 1954 ముందు ఎప్పుడూ మాకు దారి ఇవ్వడానికి నిరాకరించలేదు. మేము న్యాయస్థానానికి దాఖలు చేసిన పత్రాలు అన్నీ ఈ విషయాన్ని ఋజువుపరుస్తున్నది. ఆమాటకు వస్తే భారతదేశం దాఖలుచేసిన పత్రాలు కూడ దానినే ఋజువు పరుస్తున్నవి.

"ఈ పరిస్థితిలో మార్పు 1954 ఫిబ్రవరిలో మాత్రమే వచ్చినది. అప్పుడు భారత ప్రభుత్వం మా స్థావరాలకు మాకు సంబంధం లేకుండా చేసినది. దానివల్ల అవి విడిపోయి, అప్పటినుంచి మాతో సంబంధం లేకుండా ఉన్నవి.

"తిరిగి వాటిని తన అధికారం క్రిందికి తెచ్చుకొనడానికి పోర్చుగల్ ప్రయత్నించినది. కాని, సముద్రతీరంపై వున్న డామన్‌కు, ఆ ప్రాంతాలకు మధ్య తిరిగి సంబంధం ఏర్పడకుండా భారత ప్రభుత్వం నిరోధించినది.

"భారత ప్రభుత్వంతో చాల ఉత్తరప్రత్యుత్తరాలు జరిపిన తరువాతనే పోర్చుగల్ న్యాయస్థానానికి దరఖాస్తు పెట్టుకొన్నది. న్యాయసంబంధమైన వివాదం ఉన్నదని ఆ ఉత్తరప్రత్యుత్తరాలవల్ల స్పష్టం అవుతున్నది. (రాయబారాలద్వారా ఈ వివాదం పరిష్కరించుకొనడానికి వున్న అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకొనకుండానే పోర్చుగల్ ఆకస్మికంగా న్యాయస్థానానికి దరఖాస్తు పెట్టినదని భారతదేశం వాదిస్తున్నది.)

"అందువల్ల రాయబారాల ద్వారా ఈ వివాదం పరిష్కరించుకొనడానికి ప్రయత్నించలేదని వాదించడం వాస్తవానికి విరుద్ధమైన విషయం."

తరువాత న్యాయస్థానం విచారణను రేపటివరకు వాయిదా వేసినది, రేపు వాదోపవాదాలు పూర్తి అవుతాయని తెలుస్తున్నది. న్యాయస్థానం అధికారం విషయమై భారతదేశం చేసిన ఆక్షేపణలను పరిశీలించి నిర్ణయం జరపడానికి న్యాయస్థానం విచారణను కొంతకాలం వరకు వాయిదా వేయవచ్చు.

న్యాయస్థానం తన నిర్ణయం ప్రకటించడానికి మూడు వారాలు వారాలు పట్టవచ్చు.

'సిరియాపై టర్కీ దాడి'

కృష్చేవ్ ఆరోపణపై అమెరికా ఖండన

వాషింగ్టన్, అక్టోబరు 10: టర్కీ సిరియాతో యుద్ధానికి దిగేటట్లు చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నికితా కృష్చేవ్ ఆరోపించారు. శ్రీ కృష్చేవ్ ఆరోపణ "అసంగతంగా ఉన్న"దంటూ అమెరికా నేటి రాత్రి దానిని ఖండించినది.

సోవియట్ కమ్యూనిస్టు నాయకుని ఆరోపణలను నిరాకరిస్తూ విదేశాంగ శాఖ ఒక ప్రకటన చేసినది.

బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు చెంగల్పట్టు, మైసూరు, హైదరాబాదు పీలుపు ననుసరించిరాగ!

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ. వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు మీ బాధల తీర్చుటకు విచ్చేసెదరు.

బెజవాడ ప్రతినెల 12 వెల్కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 286
గుంటూరు ప్రతినెల 13, ఉదిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181
నెల్లూరు ప్రతినెల 14 ఉదయం హోటల్ అజంతా, ట్రంక్‌రోడ్, ఫోన్: 100
మదరాసు ప్రతినెల 14 సా॥; 15 ఉ॥ సా॥ అంబాసిడర్ హోటల్, 151 మౌంట్ రోడ్, ఫోన్: 84291.
బెంగుళూరు: 16 ఉ॥ సా॥ 25 సా॥ 26 ఉ॥ సా॥ మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్ - 5 సంపంగిటాంక్ రోడ్, ఫోన్: 2161.
మైసూరు: 17 ఉ॥ 7-30 సా॥ 5, ఇంద్రభవన్ హోటల్, దన్వంతరి రోడ్, ఫోన్: 590.
హైదరాబాదు ప్రతి నెల 27 తేది ఉదయం తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 5591.
సంప్రదింపువేళలు ఉ॥ 7-30 నుండి 12-30 సా॥ 4 నుండి 7-30.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"

పక్షాలు, మాజీక్యాలు, ముక్యాలు, వగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్ల కలిపినది.

అన్నివిధములైన దీర్ఘవ్యాధులు, మొండి వ్యాధులు నివారణకు, ఆరోగ్యము సుచేకూర్చు ఆదర్శ ఔషధము ఇది ఒక్కటే.

అడ్రసుకు ఉచిత లిటరేచరుకు:
NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు - ఆంధ్రప్రదేశ్

పనిపేరు: నాగార్జున సాగర కుడి కాల్వ 2250 అ॥ నుండి 3598 అ॥ వరకు త్రవ్వుట.

1. పై పనికి సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ ఇంజనీరు వారిచే ది 26-10-57 సాయంత్రం 5 గంటలవరకు గుంటూరులో వారి ఆఫీసులో తీసుకొనబడును.

2. ఈ పనికిగాను టెండరు ఫారములకు అప్లికేషనులు ది 21-10-57 తీసుకొనబడును.

3. టెండరు ఫారములు ది 21-10-57 తరువాత సప్లయి చేయబడును.

4. టెండరు డిపాజిటు రు. 15,000
5. సెక్యూరిటీ డిపాజిట్ రు. 15,000
6. టెండరుఫారముఖరీదు రు. 8.16 (ఎనిమిది రూపాయలు పదహారు నయా పైసలు)
7. కంట్రాక్టుపరిమితి: 12 మాసములు
8. పని విధానము L. S.

(సం) యం. ఎ. రహమాన్,
నాగార్జున సాగర కుడికాల్వ సర్కిలు సూపరింటెండింగ్ యింజనీరు.

మూలవ్యాధులకు
హాడంజా
(HADENSA)
వాడండి



ప్రసిద్ధిచెందిన జర్మన్ నివారణి. ఎక్కువ బాధ, నెత్తురు, పడుట, వగుళ్లు మొదలగువాటిని కూడా వెంటనే నివారించును.

ప్రతి చోట దొరుకును

2 వ విజయవంతమైన వారం
అశోక్ & రాజకుమారి - మద్రాసు.
రోజూ 3 ఆటలు: మ॥ 3; సా॥ 6-15; & రా॥ 9-30.
అద్భుత హాస్య రస చిత్రం
మహా తర వినోద దృశ్యం.

* జాన్నీవాకర్ * శ్యామా * టాన్నీవాకర్
"జానీవాకర్" (పెద్దలకు మాత్రం)
సంగీతం: ఓ. పి. నయ్యార్.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6&7, Thambu Chetty St., Mad